దాసభారతీ ప్రచురణలు : ౧౨

నారాయణదాస

పంచశతి

[దాసుగారి తెలుగు శతకములు]

కృతికర్త :

మహాకవి

శ్రీ ఆదిభట్ట నారాయణదాసు

సంపాదకుడు :

శ్రీమాన్ కోగంటి సీతారామాచార్యులు

ప్రచురణ :

రామక్రిష్ణా ఇండస్ట్రీస్ వారి సౌజన్యముతో

మొదటికూర్పు

1000 ప్రతులు

ఆగష్టు, 1976.

సర్వ స్వామ్య సంకలితము

ప్రాప్తిస్థానములు :

ఉపాధ్యాయుల సావిత్రమ్మ

C/o శ్రీ కర్రా ఈశ్వరరావు

4-2-13, చంద్రమౌళినగర్

గుంటూరు—2

వెల 5 రూ.

ముద్రణ

శ్రీ పి. రామకృష్ణమూర్తి

మేనేజింగు డైరక్టర్

వెల్‌కమ్ ప్రెస్ ప్రైవేట్ లిమిటెడ్, బ్రాడీపేట గుంటూరు-2

ముద్రాపక ప్రశస్తి

శా॥ శ్రీ లొప్పారి మహాంధ్రదేశమున వాసింజెంది, సాహిత్య కే
ళీ లోలత్వమునంది, సౌహృదము నోలింబెంచి, విద్వన్మనో
బ్జాలంకారత సంఘటించి, సుకవీంద్రానేక కావ్యాళి మా
లా లక్ష్మీక్రములై చెలంగెడిని మేల్కర్పూర సౌరభ్యముల్

శా॥ ఆ సౌరభ్యము రూపమై వెలసెనో? అ సౌహృదమ్మెల్ల పెన్
మూసంబోసిన మూర్తివైభవమొ? పొంపుల్ నింపు సాహిత్య కే
ళీ సౌభాగ్యమొ? రామచంద్ర కరుణాలీలా విశేషమ్మొ! పే
ర్వాసిన్ గప్పురపుం బసందు రుచిమత్ప్రారంభ మేపారెనో?

సీ॥ శ్రీరామ చరణ రాజీవ సద్భక్తుఁడై
పరమ పావనధర్మ ఫక్కి నెఱిఁగి
పృథు యజ్ఞశీల పవిత్ర చరిత్రుఁడై
పుణ్యవాసనల పెంపునఁదనర్చి
కేశవతీర్థ సంకీర్తిత శ్రీరామ
చరితముద్రణ ధురంధురతఁదాల్చి
రామనామధ్యాన రసవన్మనోవృత్తి
సకల సజ్జనమైత్రి సంతరించి

గీ॥ మహిత సీతాసతీ మనో మధురమూర్తి
రాముఁడై కృష్ణవైభ వారాముఁడగుచు
పరిమలద్దివ్య కర్పూర వంశజలధి
చంద్రముఁడు రామకృష్ణుంఁడు సాధుశీలి

శ్రీ నారాయణ దాస పంచశతి ముద్రింపించి దాతృత్వ దీ
క్షా నైపుణ్యము మెచ్చు కోఁగ్గానెడి శ్రీ కర్పూర వంశోద్భవున్
శ్రీనిండారెడు భోగభాగ్యములతోఁ జెన్నారు శశ్వత్కలా
శ్రేణి ప్రాణముగాఁగఁ బ్రోచు హరి మా శ్రీరామకృష్ణాగ్రణిన్

పూర్వ జన్మార్జితమ్మైన పుణ్యమెల్ల
నమల కర్పూర పరిమళమై తనర్ప
సుకవి విద్వత్కలారాధనకు సతమ్ము
నొప్పఁగావుత ధనము పరోపకృతిగ

శ్రీమాన్ కోగంటి సీతారామాచార్యులు

శ్రీః

దాస దర్శనము

ప్రపంచమున సారస్వత రేఖ నిత్యనూతనము నిరంతరమునై పల్లవించుట రసజ్ఞలోక మెఱుగనిదికాదు. ఆసారస్వతము బహురూపమయ్యు సంగీత సాహిత్యాత్మకమగుట సర్వవిదితము.

"సంగీత మథ సాహిత్యం సరస్వత్యా స్తనద్వయమ్
ఏక మాపాత మధుర మన్యదాలోచనామృతమ్"

అను నభియుక్తోక్తికి సంపూర్ణ లక్ష్యములైనవారు జయదేవ నారాయణ తీర్థ ప్రభృతులు. సామగాన ప్రియుడగు పరమాత్మ సాన్నిధ్యము వారికి లభించినంత సులభముగా శీఘ్రముగా నితరులకు లభింపదు. అట్టి వారిని విజ్ఞాన పూర్ణులనియు పూర్ణ పురుషులని పెద్దలు వ్యవహరించుట కద్దు. శ్రీమదజ్జాడాది భట్ల నారాయణ దాసుగారు మహాపూర్ణపురుషుడు. కేవల సంగీత సాహిత్యములే కాక కథా గాన నృత్య కవిత్వాది నానా రసవత్కలా నిధానమైన వారగుట పుంభావ సరస్వతి యనుటయు నతి శయోక్తి కాదు. శాస్త్ర సంపత్తి వానికన్నింటికి జీవభూతమైనది. అన్నింటికంటె వారి మహోదార్యము ధీరశక్తి సర్వత్ర గోచరించును. ఆవారి సర్వవిజ్ఞాన విధానమున కీ పంచశతి ఒక విశిష్ట మణి దీపిక.

సాధారణముగా సంస్కృతాంధ్ర కవులు శతకముల నత్యధికముగా నాదరింతురు. ఈ యాదరణమునకు హేతువులను పెక్కురు పెక్కు విధములుగా నూహించిరి. కావ్యరచనా యోగ్యతకై యిష్టదైవ ప్రార్థనాత్మకమైన ఒక అభ్యాసమని చాలమంది యభిప్రాయము. అది త్రోసి రా జనరానది. ఈశతకములు మాత్ర మట్టివికావు. వీని ప్రత్యేకత విలక్షణముగా గోచరించును. నారాయణదాస వ్యక్తిత్వము నెఱిగిన వారెవ్వరైనను అభ్యాస మాత్రమన లేరు. ఆయన సమాజ

పాండిత్య ప్రజ్ఞాపాటవోపేతుడు. తొలి మలి పద్యములు ఓకే సమయమున వ్రాయబడినట్లుండుట వీరి సర్వప్రత్యేకతకు పరమోదాహృతి. వీరి పద్ధతి యొక్కటి స్థిరమైనది. పద్యముగాని పాటగాని మాటగాని వ్రాసినదానిని మరల మరల జూచి హెచ్చు లొచ్చులను సరిచేయునలవాటులేదు. మహారణ్యభూమి వలెనే, నిమ్నోన్నతములతో సహజ ప్రకృతివలెనే వీరికవిత్వము శోభిల్లు చుండును, కృతిమత యనునది వీరికి బొత్తిగా నచ్చనిది. సర్వ ప్రపంచ విషయములు వీరి బుద్ధికి గోచరించును. సాంప్రదాయికములు వీరికి నచ్చనిచో నిర్భయముగా నా విషయము నుద్ఘాటింతురు. సహేతుకముగ నిర్ధారింతురు.

మహాకవులు కొందరు శతక రచనలు చేయుటలో తాత్పర్య మేమియా యని యాలోచించినచో స్వార్థబుద్ధికంటెను పరార్థబుద్ధియే స్పష్టమగును. తా మేదైవముయొక్క కృపకు పాత్రులై కలిగిన బాధలను నివారించుకొన్నారో అట్టి బాధ లెవ్వరికినేని కలిగిన నా స్తుతులచే నాదైవతములు ఆవారి బాధలు తీర్చునుగదా ! లోకమున కుపకరించు నన్న మేలియూహయే ఈ శతకరచనకు కారణము. చూడగా మూక పంచశతి యిట్టిదేకదా ? తత్పారాయణముచే బుద్ధిహీను లెందరెందరో మహాకవులగుట లోకమెరుగునుగదా ! అట్టి మహిమగల శతక సంపుటియా పంచశతి.

ఇందు సూర్యనారాయణ శతకము మొదటిది. సూర్యనారాయణుడు ప్రత్యక్షదైవము. లోకమునకు ఆరోగ్యప్రదాత. నారాయణ దాసులో వట్టి నారాయణుడుకాడు. సూర్యనారాయణుడు. ఇన్ని సంబంధములతో ఈశతకము సాగినది.

"ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేత్ శ్రియమిచ్ఛేద్ధుతాశనాత్
ఐశ్వర్య మీశ్వరాదిచ్ఛేత్ మోక్షమిచ్ఛేజ్జనార్దనాత్

అను నభియుక్తోక్తి ప్రకారము సూర్యభగవానుని వలన నారోగ్యము నొందుట మయూరాది మహాకవుల చరిత్రలు తెలుపుచున్నవి.

ఈ మహాకవి కేవలమారోగ్యమేకాక ఆరోగ్యాది మోక్షపర్యంతము సూర్యభగవానునే ఉపాసింపవలెనని తన సిద్ధాంతము స్పష్టపఱచినారు. సూర్యదేవుని నవరసమూర్తిగా చిత్రించుట మాత్రము ఈ మహాకవికే చెల్లినది.

"కమలాళిన్ విగసింపఁజేయునెడ శృంగారంబు, హాస్యంబు దు
ర్దమ మందేహ తమిస్రమారణమునన్, రౌద్రాద్భుతో ద్వీర సం
క్రమ బీభత్స భయానకంబులు లసత్కారుణ్యముం దావకీ
నమహాభక్తులయందు, న స్తగిరి పొంతన్ శాంతభావంబు నీ
వమరంజేయుదు నిత్యనిర్గుణుడవై హా ! సూర్యనారాయణా !"

ఇది దాసుగారి పద్ధతి. ఆయనబుద్ధికి అగమ్యము లేదు. లోకమునందలి సర్వపదార్థములను మేధావి లోకోత్తరముగా సర్ది యనుభవించవలెను. ఆమేధ వీరికి వలసినదంతయున్నది.

ఈ మహాకవి సర్వమతసిద్ధాంత సారసర్వస్వగ్రహణ పారీణత అబ్బురముగొల్పును.

"సరిగా బౌద్ధులు విన్నభావముగ, హంసల్ సత్తుగా, దార్కికుల్
పరమాణుస్థితిగా, బహుప్రకృతిగా, బల్మారు సాంఖ్యుల్ సదా
ధర మీమాంసకులెల్ల గమ్మగ ! బరంధా ముమ్మగా యోగులం
దురు, నేనో మఱినీవే సర్వమని యందున్ సూర్యనారాయణా !"

దీనికిమూలము ప్రసిద్ధమైన శ్లోకమున్నది. నేనో మఱినీవె సర్వమని యందున్ అనుట శ్రీ నారాయణదాసవ్యక్తిత్వము.

దాస నిశ్చయమిది

నీ దాసుండగు వానికాపదలురానేరా, వొకప్డబ్బినన్
సూదిన్నీళులు నిల్వనట్లు పడినెంతో దూరమైపోవు, త్వ
త్పాదాంభోరుహచింత నౌషధము తప్పన్ లేదు పాయఁబువే
రేదైనన్ భవరోగమూడ్చుటకుఁ దంద్రీ ! సూర్యనారాయణా !

ఐహికాముష్మిక సౌఖ్యదాతృత్వము సూర్యభగవానుని ధర్మ మనిగదా వీరినిశ్చయము. వారి భక్తితత్పరతకిది పరమ దృష్టాంతము.

"ఊహాపోహల శాస్త్రశోధనములన్ యుక్తుల్ క్రతుస్నానముల్
సోహమ్మంచువచించుటల్" వృథలు, సత్యంబున్ దయన్ గల్గియు
శ్రీహంబొప్పగ భక్తితో భవదుదంచన్నామ సంకీర్తనం
బాహా సేయక మోక్షమబ్బునెటులయ్యా! సూర్యనారాయణా!"

నిరంతర భగవన్నామ సంకీర్తనముకంటె మోక్షమునకు సాధనమింకొకటి లేనేలేదని వారి విశ్వాసమును పలుబముఖముల చిత్రించి తెల్పినారు. నవ విధ భక్తులలోనిదగు సంకీర్తనభక్తి ముఖ్య భక్తిగా తానుస్వీకరింపలేదు. ఈ గ్రంథోపసంహారమును తిలకింపుము.

"ఆయంగా సకలశ్రుతిస్మృతి పురాణాద్యర్థ సారంబుల
బ్బు నాశక్తి కొలందిచూచి తుదకమ్మె పాధిగైకొంటి నం
పరిణామోధితరింపజేయుటకు యుష్మద్భక్తి దప్పన్య మీ
నరలోకంబున లేదు పాయమని యన్నా! సూర్యనారాయణా!

ఇదివారి నిశ్చయము. సకలశ్రుతిస్మృతి పురాణాదులను మథించిన వినూత్న విచిత్ర విశేష విజ్ఞానముతో మథింపగా నవనీతమువోలె వెలువడిన పరమ సిద్ధాంతము భక్తి. ఆభక్తి నవవిధములు గావున సంకీర్తన పరమమోక్షసాధనము.

"మోక్షసాధన సామగ్ర్యాం భక్తిరేవగరీయసీ" అనియు
"భక్తిరేవైనం గమయతి, భక్తివశః పురుషః" అనియు

శ్రుతిస్మృతులు చెప్పుచున్నవిగదా! శ్రీమద్భాగవతాదులు ఈ విషయమునే ఉద్ఘాటించుచున్నవి గావున శ్రీదాస భక్తి సిద్ధాంతమున శాస్త్రీయము సర్వజన సంసారసంతరణ సదుపాయమనుటలో సందేహములేదు.

ఇట్లే ఇందలి పద్యములన్నియు వినూత్నచిత్ర మహావిషయ ప్రతిపాదకములగుటయేగాక సహజసుందరములు నగుట శ్రీదాస ప్రతిభకు

అపార వ్యుత్పత్తికి పరమ దృష్టాంతములు. అన్ని పద్యములు ప్రథమోదాహరణార్హములే గావునను, నిరవకాశము నెత్తిపై త్రొక్కుట చేతను ఈగ్రంథ ప్రస్తావన నింతటి విరమింపవలసెను.

ఇక రెండవది మృత్యుంజయము. అనగా నిది నిజమైన మృత్యుంజయమే ! సంజ్ఞా మాత్రముగాదు.

మృత్యుంజయుడు పరమశివుడే గదా ? మరల నామధేయమున శివ పద ఘటనమేల ? దాసభారతి నిర్విశేషముగ దొరలివచ్చుననుటకు నామనసొప్పదు, — కావున మొదటి మృత్యుంజయ పదము విశేషణము. ప్రాణాపాయకరవ్యాధిలో నుండగా శ్రీదాసభారతి పరమశివుని స్తుతించినది. అది మృత్యుంజయమైనది. ఈ శతకమును ఎవ్వరు పఠించినను వారెల్ల రపమృత్యుంజేతలగుదురు. కేవల మృత్యుంజయమే కాదు శివము కావలయు. కావుననే నామధేయము మృత్యుంజయము. సంబోధన, జగన్మంగళాత్మకమైన శివనామము సెబాసు !

తొలిపద్యమున సూర్యనారాయణ శతకమునకు వలెనే శ్రీకారాదులులేవు. శ్రీకారాదిగా కావ్యప్రారంభము అనునది సామాన్యము. కాని మహార్తి పూర్ణమగు హృదయముతో స్వామిసన్నిధికి పరువెత్తు దాసభక్తి పరమవిశిష్టముగా సంబోధించినది.

“ఓనాథ దీనరక్షక మానుగమముగావుమా !” మొదలు నూరవది యగు “శివ శివ శివ మృత్యుంజయ ! భవ భవ భవ పాపదూర భక్తాధారా !” వరకు ఏకరూపముగా పరమార్తి బంధురముగా ఇష్టదైవస్తుతి విషయికమైన రతి సాగినది. ఇట్లు సాగుట మహాకవి లక్షణము. లౌకికములగు కామక్రోధాదుల కతీతమైనపుడుగాని ఏవంవిధ మహానిష్ఠ కుదురదు. శాస్త్రవ్యుత్పత్తిగల మహాకవులు శాస్త్రీయ సంప్రదాయము లెట్లు నిక్షేపింతురో ఈ పద్యమునందు గోచరించును. పూర్వార్ధమునందు శివ శివ పదములు నావృత్తము చేయుట. ఈయా

వృత్తి పరిసమాప్తిద్యోతకము. ఇంతకంటె చేయవలసిన స్తుతిలేదనుట. ఈ స్తుతియు పరిసమాప్తమైనదనుట. ఇట్టి చమత్కారములు దాస కవితా వాహినిలో కోకొల్లలు దొరలివచ్చును.

ఈ మృత్యుంజయము వారి సోదరులకు వ్యాధి సంక్రమింపగా వైద్యు లసాధ్యమనగా బంధువులు బిక్కమొగములు పెట్టగా నాడీ సంచలన మపమార్గము పట్టగా నారాయణదాస మహాభక్తి ఈ శతకౌషధి సంజీవనీ మహామహిమచే సోదరుని పునరుజ్జీవితుని చేసుకొన్నది. దాసానుభూతియట్టిది.

ఒకపర్యాయము దాసుగారు బందరులో హరికథ చెప్పుటకు వెళ్ళినారట! అపుడు శ్రీవిశ్వనాథ సత్యనారాయణగారితల్లి నాయనా! మబ్బుపట్టినది వానవచ్చిన కథ యెట్లు జరుగునో ! అనగా నారాయణ దాసుగారి కథగావున వర్షము రాదమ్మా ! అన్నారట ! వర్షములేదు. కథ లోకోత్తరముగా సాగినది. ఈ విషయమును శ్రీసత్యనారాయణ గారు వారేచెప్పగా మరికొందరు పెద్దలతో గలిసి విన్నాను దాసభక్తి మహిమయట్టిది.

నిష్కృష్టము పవిత్రమగు నాథభక్తిభావము ఈ శతకములో రూపుగట్టి ప్రవహించినదనుట సహజోక్తియేగాని మెచ్చుగాదు. ఈ శతకమెల్ల తనజోడు కవపాటకాడునైన సోదరుని రోగబాధ నివారణకై దాసహృదయము పడెడి ఆరాటము నూరుపద్యములలోను సాక్షాత్కరించును "క్రియాసిద్ధిస్సత్త్వేభవతి మహతాం." అన్నసూక్తి కింతకంటె లక్ష్యమేమి కావలెను ? ఇందలి పద్యములన్నియు మారేడు దళములవలెనే భాసించును. ప్రతిపద్యము విస్తృత వ్యాఖ్యానార్హము. వివరణము మొదలిడినచో మూల గ్రంథమునకంటె ద్విగుణముగా భారమగును. అన్నిపద్యములును శివమూర్తులే! ఏదేనినేని హెచ్చు లొచ్చులనలేము. అది దాస ప్రతిభ.

"ఇది బిరుదు నీదు భక్తుల
సదయత రక్షించినావు శంకరుఁడవుగా
పదునాల్గు భువనములలోఁ
బడపడి చాటుదునిఁకన్న బ్రదికించు శివా!"

చిత్రము! భక్తులను రక్షించుట పరమశివుని బిరుదు. అనగా అలంకారము. సేవ్యుల కింతకంటె ధర్మమేమున్నది? అలంకారమేమున్నది? దీని పదునాల్గుభువనములలో చాటుశక్తి మాత్రము ఒక్క నారాయణదాస మహాకవికే గలదు. ఇది వినిమయము. రక్షణమొకరివంతు, దానిని ప్రచారము చేయుట యొకరివంతు వీరిద్దరు నసాధారణులు. సేవ్యసేవకభావము ఇట్లుండవలెగదా!

చివర కొక్క సత్యమును చెప్పుచున్నారు దాసుగారు.

"సత్యము నీదగురక్షణ
సత్యము నీభక్తులెల్ల సౌఖ్యముఁ గొంటల్
సత్యం బీశతకంబని
సత్యత నాయన్నఁ బ్రోవు సర్వేశ శివా!"

ఈ శతకము సత్యమనగా శతకాను సంధాతలకు మహాఫలము మృత్యుంజయాత్మకము తప్పక సిద్ధించునని పరమ ఋషివలెనే పుణ్యమును అందరకును పంచిపెట్టెడి ఔదార్యము దాసుగారిది.

మూఁడవది ముకుందశతకము.

ఈశతకారంభమున సత్యనారాయణ స్తవమున్నది. ప్రతి పద్యమునను నారాయణ శబ్దమున్నది. మకుటము మాత్రము ముకుందయని. భగవత్తత్త్వమేకరూపమైనను మూర్తులు తత్ప్రతిపాదక మంత్రములు భిన్నములుగావున మూర్తి భేదము నంగీకరింప వలెను. తాత్పర్యము సత్యనారాయణ శతకమేయయ్యును కందపద్యాంతమున నాగణము అమకదుగావున మోక్షప్రతిపాదకతాద్యోతకమగు ముకుంద శబ్దమును సవిశేషణముగా మకుటీకరించి తమ తాత్త్వికతను స్పష్టము చేసినారు.

మొదలి శార్దూలముగాక సరిగా నూరు పద్యములు. అందరును తరించుటకే కందములు వ్రాసినట్లు రచన ఫలమును పరబ్రహ్మసాక్షికముగా పాఠకులకు ధారవోసినారు. బిందు పూర్వక దకారప్రాసతోడి పద్యము చివర కూడ బిందు పూర్వకద కారముతో నాగుట పద్యమున కొక అందము వచ్చును. ఇది కేవల శాబ్దికమే యయ్యును అప్రయత్న సిద్ధముగావున వాక్యార్థాపకర్షకము కాకపోవుట చేతను అధమము మాత్రము కాదు.

ఈ ముకుందశతకము కుందప్రసూన గుచ్ఛము వలెనే గుబాళించు చున్నది. విరజాజి పొట్లమువలె పరిమళించు చున్నది. ఇందందెందైనను సుఖంబందు భక్తియే యుపాయమని మదికి విందుగా రోగములకు మందుగా భక్తిని భావించి తరించిన మహాభక్తియోగి దాసుగారు.

"మందరధర! రారా! శ్రిత
మందారా! రార! పాపమర్దనరా! గో
విందా! రా! నారాయణ
కందళితానంద మూల కంద ముకుందా!"

ఆటలు మరగిన బాలకృష్ణుని బ్రతిమాలుచు పిలుచు యశోదాదేవి ఆరటము ఆప్యాయము ఆహ్లాదము ఈపద్యమున నాలుగు వైపుల జూచుచు పిలుచుటలు తోచుచున్నవి.

హరవిలాసమున చిరుతొండనంబి కథలో సిరియాళుని వండిన పిమ్మట పరమశివుడు పిలువుమనగా తల్లి గద్గదసదద్గళముతో "రారా వణిగ్వంశ వారాశి హిమధామ" అని దిక్కులుచూచి పిలిచినది. తత్తద్వ్యంజన పాకగంధిలములైన అనయములతో వచ్చినాడు. అట్టి పద్యము మురుదుగా గాన్పించు చున్నది. నే నరువది నాలుగు లఘువులలో నారాయణునే పిలువగా నీకంత సీసపద్యము కావలెనా అని శ్రీనాథుని వెటకారమాడు చున్నట్లున్నది. ఇద్దరు సార్వభౌములే. గావున ఒకరి

నొకరు సరసములాడు కొనుట దొసగుగాదు. ఆసార్వభౌమునకు మీసలున్నట్లు నేనెఱుగను.

ఈ మహాకవి ప్రాసలను గాని ఉపమలను గాని ఉత్ప్రేక్షలను గాని అందుకొన్నచో బంఙ్గనుండి గ్రుమ్మరించినట్లుగాని మహామేఘము వర్షించినట్లుగాని వేరుగాదు. ఆసేతు శీతాచలము తిరిగితిరిగి అన్ని సారస్వత ప్రక్రియలందును ప్రథమతంబూల మందు కొన్నవారే. పండ్లికిలించి చిత్తమనుట వారెరుగని విద్య. సహృదయ మిత్రుల యెడల, నిగర్వులు నిరాడంబరులను నగు విద్వాంసుల యెడల వారుచూపెడి అపారగౌరవము అనన్యసామాన్యము, నాన్యతో దర్శనీయమును. ఒకటి రెండు పద్యములకే ప్రాసలందక గ్రుడ్లు మిటకరించి ప్రాసలే మార్చుకొనెడి నేటి చాలమంది కవుల కీశతకము పరమాశ్చర్యమును కలిగించుటలో వింతలేదు. ఇన్ని ప్రాసలును చమత్కారజనకములై సహృదయ విస్మయమునే గొలుపునుగాని వచ్చినవే వచ్చుచున్నవని అసంతుష్టినీయవు.

అన్ని పద్యముల వెనుకనుండి పురాణగాథలు తొంగిచూచును. ఉదా.

"బందెలిడెద నను నెదనిదె
పందెము నీకంటె మొండివాడనురా। గో
విందుండా। నారాయణ।
కందలితానంద మూల కంద ముకుందా।

హృదయమున భగవంతుని బంధించుట యోగులచేతనైనదే గాని మానవులకు గాదు. ముకుందుని హృదయమున బంధింతునన్న మాట సంయమిత్వ ద్యోతకము. గోవిందుండా! అని సంబోధించుట మరింత విశేషము. ముకుందున కాసంబోధన మిష్టము.

గోవిందేతి యదాఽఽక్రంద త్కృష్ణామాం దూరవాసినమ్
ఋణం ప్రవృద్ధ మివమే హృదయాన్నాపసర్పతి"

ద్రౌపది గోవిందా! యని పిలిచిన ఆకేక ముకుందుని చెవులబడి అధమర్ణుని గావించినదట! దీనికి తిక్కన "ఈగగరాని అప్పు" అని తెనిగించినాడు. అట్లే ఈ గోవింద పదముకూడ గోశబ్దాభిధేయార్థముల నన్నింటిని ఆవృత్తిచేయుచు అద్భుతార్థము నొసగుచున్నది. స్వామి దర్శన మిచ్చినను పోల్చుకొనలేక మఱపుచెందుట ప్రకృతిసహజమైన సత్యము. భగవత్తత్త్వము నెఱిగిన వారికందరికినీ ప్రపంచ మసత్య మనియే తెలియునట! సర్వనిరాసను భూతదయాభివృద్ధి వారికి పరమ సమ్మతములు. ఆయుశ్శేషమంతయు భగవద్గుణసంకీర్తనమునకే విని యోగింపజేయుచుండవలయునట! ఇది భాగవతధర్మము. ఇదిగో!

"నీపాదకమల సేవయు
నీ పాదార్చకుల తోడి నెయ్యమ్మునితాం
తాపార భూతదయయును
దాపసమందార నాకుదయసేయఁగదే!"

దాసబుద్ధియు దాసకవిత్వము నీజాతివి. వారి కోరికచూడుడు! ఎందైనను మిత్రులకందరకును భగవద్భక్తినందింపుమనికాళిందీప్రియుని కోరుచున్నారు. ఈ శతకము వ్రాసి భగవదంకితము చేసి దాస హృదయము పొందిన యానందమునకు మేరలేదట! ఇది సత్యము: సదానందమును ఇంకేలు వ్రాసి చిట్టచివర

అందఱు దరియించుటకే
కందము లాచంద్రతారకంబుగ మహిలో
నందెఱపుము నారాయణ!
కందలితానంద మూలకంద! ముకుందా!

ఇది సర్వ ప్రపంచ సంసార సంతరణ వాంఛ. పరమ హంసలకు మాత్రము చెల్లినది. వీరికడ చెల్లినది.

వీరు ఆంతరంగికవైరాగ్య సంపత్తి కలవారు. ఆశ్రమ స్వీకారము లేని పరమహంసలని నాతాత్పర్యము. ఈ శతకమెల్ల హృదయముతో

చదివిన నీయర్థము తెల్లమగును. ప్రతి పద్యము నారాయణ శబ్దాంకితము. మకుటము శబ్దార్థవివరణము చేయుచున్నది.

ఆనంద కందము నారాయణుడే గదా! మిగిలిన యానందములు నిత్యములు గావు. అనిత్యములైన వాని ఆనందములుగా వేదాంతులొప్పరు. కావున పరమహంస సంస్మరణార్హ మగు నారాయణ శబ్దమును పద్యాంతమున నిక్షేపింపక పద్యగర్భమున నిమిడ్చినారు. ఇది వారి ఆంతరంగిక నారాయణ పరాయణతను అర్థతః ధ్వనింపచేయుచున్నది. ఇది కావ్యభాషలో ఒక విధమైన శిల్పరచన.

నాల్గవది వేల్పువంద. ఈ వంద పద్యములును గండశిలల వంటి సీస పద్యములు. ఈ వంద పద్యముల కర్థము తడవులాడక చెప్పుట ఎంతవారికేని యసాధ్యమే! చెప్పినచో తెలుగు దేశమున వానికి తెలుగులో నికఢోకా లేదు. ఇది నాటు తెలుగు. దీనిని పాఠ్యగ్రంథముగా కూర్చినచో తెలుగు వారికి చక్కని తెలుగు పట్టుపడును. కాని ఇట్టి గ్రంథములు నిర్ణాయకుల దృష్టి కెక్కవు. కష్టములేనికమ్మని పుస్తకములు విద్యార్థుల మనసుల నాకట్టును గదా! విద్వత్తా సంపాదనము నేడు వెనువెను కలైనది.

కవి సింహాచల నారసింహుని నూరు పద్యములలో స్తుతించుచున్నాడు. అన్నియు సీసములు. ఉక్కు కంబమున నలవోకగా నావిర్భవించినవానికి సీసమున సాక్షాత్కరించుటలో సంశయమేమి? అచ్చమైన తెలుగు వృత్తము సీసము. నాటు తెలుగు భాష. అసలు తెలుగు దైవ మప్పన్న. కవి వెలితిలేని తెలుగు మొలక. సంస్కృత భాషకు మార్దవ మాధుర్యములు లేవని తెగువతో పలికెడి తెలుగు డెందముతోనే ఈశతకము నిడిచినది.

'యతో వాచో నివర్తంతే' అన్న ఉపనిషద్వాక్య మందుకొని దృశ్యము నదృశ్యమునగు పరమాత్మతత్త్వమును అనిదం పూర్వ ధోర

ణిలో వర్ణించినారు. తొలిచదువులే పరమాత్మను తెలియలేక మళ్ళినవి. వాని కందని నీవు నానాటు మాటల కందెదవా! నాటు మాటలతో మనకు అప్పల నరసన్న నందించినాడు.

"పీనులు లేకీవు వినెదు కన్నులు లేక కనెదు" ఇది పరమాత్మ యొక్క సత్తను వర్ణించుచు అతీంద్రియములైన సర్వకార్య సమాచారములను వివరించుశ్రుతి. అచ్చముగా తెలుఁగు మంత్రముగా ఆర్ష దృష్కతో ఉపాసించినారు. దాసనిశ్చయ మెంతనిక్కచ్చియో! పులిపొదుగు పిదుకబోవనౌనట! పామునోటనైన చేయి పెట్ట వచ్చునట! మొసళ్ళ రేవున స్నానమునకు దిగవచ్చునట! పిచ్చికుక్కతో నేస్తము చేయవచ్చునట! నేను తప్ప మరేమియు లేదని కూడు కూటములకు మాత్రముచేయువాడు కొంటె మాటలు వినరాదట! భగవత్సంబంధములేని వాని సంబంధము పై కార్యములకంటె దుష్కరముగా వెల్లడించినారు. ఇదివారి పరమ నిశ్చయము. వెనుకటి కవులు కూడ ఈ నిశ్చయమును వెల్లడించినారు. కాన హృదయదఘ్నముగా ననుభవింపక అందలి మంచి చెడుగుల నాకళింపుజేసి కొనక దాసభారతి వెలువడదు. పర ప్రత్యయ నేయబుద్ధి వారికిగాదు సరిగదా వారి శిష్యులకు కూడలేదు అంతటి స్వతంత్ర నిశ్చయముగలవాడు. అంతటి నిగర్వి. అంతటి రసో న్మాది. అన్నివిధములైన దినుసులు సమ్మేళన కలవాడు 'నభూతో నభవిష్యతి' గదా!

దాసచిత్తవృత్తి ఎంతచక్కగా తీర్పబడినదో:

"అక్కటా! యీయాస్తి తక్కువ పోతర
మెక్కువ బ్రదుకు నాకెట్లువచ్చె?
పీపవి కాదిద్ది నేఁ గ్రొవ్వునన్ పల్లు
కొన్న సేగికి మారు కుడ్చుచుంటిఁ
తమగట్టుకొనఁ బ్రాకు దాఁదెచ్చుకొన్నట్టు
కోరి యీ చిక్కు తగుల్చుకొంటిఁ

దిమ్మరిడు సీలూడఁదీసిన తీరున
నే విట్టి పంటఁ గట్టెడపుకొంటి
ముదిసియున్ జెడ్డవాడుకన్ వదలకుంటి
బిడెమెడసి తగవరిలాగు ప్రేలఁచుంటి
సీగడుసు వెఱ్ఱివానిసీవేలెదెట్లు?"
రెంట త్రాగుడు తిండి మెట్టంటు వేల్పు!

గడుసు వెఱ్ఱిదనము. గడుసుదనము, వెఱ్ఱిదనము. రెండునున్న వాడే! కావుననే నీవెట్లేలికొందువయ్యా! గడుసుదనమును సింహముఖముతో మాన్చి, వెఱ్ఱితనమును మానవ దేహముతో మటుమాయము చేయుమని యభ్యర్థనము. చాల చిత్రముగ భావమును ప్రకటించుట దాస సహజశక్తి. కంట తడిరాదట! పొడిపొడిగా నేడ్వ చేతకాదట! వట్టిమాటల బండారముగాదురా బాబూ! పొడి యేడ్పులు నా చేతగావు. నేను బూటకములవాడను కాను. ఆర్ద్రహృదయముతో పరమార్తితోనే నిన్ను పలుకుదును. పాడుకొందు ననుట.

మంచి నడవడి లేకపోయినచో భగవత్సాక్షాత్కారము కలుగదని ఉపదేశము. ఈ పద్యము ఒక గండరువు. అనుకొన్నట్లు శబ్దములు హత్తుకొని యొదుగుట కవిపురాసుకృతపరీపాకము.

"దండము దండము దండము దండము
దండము వలమురితాల్ప? నీకు.
జోహారు జోహారు జోహారు జోహారు
జోహారెరచిదిండి సూడ! నీకు
గొండీలు గొండీలు గొండీలు గొండీలు
గొండీలు కదలి యల్లుండనీకు
కైచాఁపు కైచాఁపు కైచాఁపు కైచాపు
కైచాఁపనలఁబుట్టుకంటి! నీకు

అలకాపరి దీవెంకోల నీకు
మోడు పోయడ్డు చెమ్మటలాడనీకు
మఱిమఱియు మొక్కులో పెరుమాళ్ళ నీకు
రెంటగ్రాగుడు తిండిమెట్టంటువేల్పు ।

ఇందు పదముల పౌనరుక్త్యము తద్గతమైన భావనైరంతర్యమును స్పష్టము చేయుచున్నది. దాసదృష్టి విశేషమిది. ఎన్నివిధముల పద్యమును మలచి విరిచి పరిచి వ్రాయనగునో అన్నివిధముల వ్రాయగల శక్తి దాసశక్తి.

చివరిపద్యములు అచ్చ్యుతగుతత్త్వమును భక్తినిచాటును. సాంసారికములైన పరిస్థితులన్నియు కల్లజంజాటములైనవి. ఇదివట్టిమాటగాదు. అనుభవముతో పండినమాట. ఆపంటకు తరువాత పద్యము సాత్త్వ్యము. సమత్వబుద్ధి.

"విద్యావినయసంపన్నే పండితే గవి హస్తిని
శునిచైవ శ్వపాకేచ పండితాస్సమ దర్శినః"

"సమశ్శత్రౌచ మిత్రేచ—ఇది పరమవైరాగ్య సంపద. ఈ సంపదకు వైరాగ్యము బీజము. కావున నీ పద్యములు కేవల వాచనికములుగాక అనుభవ పూర్వములనుట కుదురుకొనుచున్నది. వీరితత్త్వము భక్తిప్రధాన మంటినిగదా! చివరికి వారు శ్రీనారసింహుని కోరెడిది ఒక్కటే! అది ధ్యానభక్తికాదు. అనన్యభక్తి. అదినిజముగా నొకవెఱ్ఱి. అదిలేక ముక్తిలేదు. తన ఆరాధ్యదైవమును పసికందునువలె, స్నేహితునివలె, సోదరునివలె, తండ్రివలె, దల్లివలె, భర్తనువలె, ప్రభునివలె, ఉపచరించుట. ఉపాసించుట

"నా ముంగిటన్ విల్వు నాయనా । నీకుషేఁ
బోయుదు నాఁబాడి పొట్టనిండ
నాపాలికిన్ రమ్ము నాయనా । నిన్నుమ
లాకలోముంచి నీకాకమాన్తు

వాకుఁగాన్పించుము నాయనా । పీమేను
　　నిమిరి నీబడలికల్ నెట్టివైతు
నాచెంత నుండుము నాయనా । యనయము
　　నన్నులాగున నిన్నుగాచుకొందు
చెల్లబిడ్డలహార్చ్ కూడెల్ల-పలి నుంపతోనుంటివేనాటి నుండి యిట్టు
లానుమికనైన నావల్కు-పానకంబు రెంట త్రాగుడు తింది మెట్టంటువేల్ప.

ఇది నిజమైన కవికిగావలసిన యార్తి. భాగవతమున నడుగడున ప్రత్యక్షమయ్యెడి భగవద్విషయకరతి. ఇదివీరికి పుట్టుకతో బట్టినది. ఎరువు కాదు.

శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారి మాస్వామిలోని యీ పద్యము గుర్తునకు వచ్చును, పౌర్వాపర్యముతో నిట బనిలేదు. ఏక జాతి ప్రయుక్తమగు భగవదుపచారరూప మనోధర్మమును మాత్రమే మనవిచేయుచున్నాను.

"కరితో బ్బుట్టము కొంగుతో పునుక భిక్షాపాత్రచేబూని పం
న్కరణం బించుకలేమి మైజడలుమూఁగన్, బొజ్జ పెల్లాకటన్
సురుగన్ ముమ్మొన కట్టితోఁ తడుముకొంచున్ లచ్చిగేహంబుముం
దర నిల్చున్ భయదీయభిక్షుకత కంతంబెప్డు ? విశ్వేశ్వరా ।"

ఎందరెందరో పరమశివుని భావించినారు. ఆ శివమూర్తిని ఆ ఆదిభిక్షుని భైక్షువృత్తికి జాలిపడిన వారెందరు ? అంతటి పరమార్తి పూర్ణమగు హృదయమెందఱు కవులకు కలదు ? సరిగా ధూర్జటి తిన్నని ముఖమున జాలిపడినాడు. వీరు స్వయముగానే జాలిపడుచున్నారు. దాసకవిత ఉత్తమజాతిది. మహచ్ఛబ్ద విశేషణ యోగ్యమనుటకు ఇంతకంటె ఉదాహరణ మేమికావలెనో !

ఉపసంహారములో కవి న్యస్తభరత్వము స్పష్టమగుచున్నది. నాటుమాటుతో చెప్పితినయ్యా ! నాలోటునెంచవద్దు. నానోరు తెలుగునోరు. ఇంకొకటి నానోటరాదు. వచ్చెనేని సహజముగా

నుండదు. నీ వచ్చమైన తెలుగు దయ్యమవు.— కాని ఒక్కటి. నాకేది లెస్సయో ! ఏదికాదో నేనెఱుగను. న్యాయం దేదోసగుండెనో గుణముండెనో నేనెఱుగను. నీవే గ్రహించి నాకు కావలసిన కోరికను ప్రసాదింపుము. ఎల్లప్పుడు నిన్నిట్లే పాడుకొనుచు నాడుకొనుచు నూరేండ్లు హాయిగా బ్రతుకనిమ్ము. ఇది దాస ముగ్ధహృదయ లక్షణము. మోక్షము కోరలేదు, కోరనక్కరలేదు. ఇంతకంటె మోక్షమున కధికారి యెవ్వడు ? అది స్వామికి తెలియదా ! కోరని కోర్కె నెనరుతో నొసంగుమనుటలో నిదిచిత్రము! దాసుగారు సంసారమునకై తాపత్రయము పడినట్లు కన్పింపదు. వారు యోగివైఖరి భూత భవిష్యత్తులను దర్శింపగలవారు. తాను కవియై పుట్టినవాడు గావున తరువాతి వారికి వలసినంత స్తోత్రసంపదను త్రవ్వియిచ్చినాడు

ఐదవది సత్యవ్రతి శతకము. పద్యసంఖ్యా విశేషమును పురస్కరించుకొని లాక్షణికవచనము నందుకొని శతకమని వ్యవహారము సిద్ధము. శతకముగాక మరేమగునో యన్న అద్వితీయ దాస ప్రతిభా వైదుష్యముల కెత్తినమణి ధ్వజము; సమస్యాపూరణము.

చాలమంది యవధానుల నెఱుగుదుము. మహాశుకవుల నెఱుగుదుము. ఒక్క సమస్యను పూరించుటకే జన్మమెత్తినంత పని యగును. ఒకటి రెండు విధములుగా పూరించు నప్పటికే తడియారును. ఇదేమియో కాని ఒకే సమస్యను నూరు విధములుగా పూరించుట మానవసాధ్యమా! నాకు మాత్రమిది ప్రశ్నయే!

ఇట్టి విషయమున ఒక సమస్యను నూరువిధములుగా పూరించి సెబాసనిపించుకొను నట్టి సామర్థ్యము నాయెఱిగినంతలో దాసుగారికే యున్నది. తడవు కొనకుండ ఒక్క ప్రాసతో వంద విధములైన విషయములను తెచ్చి పూరించుట. ఆపూరణలన్నియు నందదుకులు గాక రమణీయములుగా నుండుట ఎంత అదృష్టము. భారతీచరణ మంజీర ఝుళంఝారావములేగాని ఇవి పద్యములా అనిపించుట ఎంతసుకృతమో!

సమస్యాపూరణాత్మకమైనను నీతి బోధకమగుట చిత్రము! కావుననే దీనిని ప్రత్యేకముగా గాక శతక సంపుటిలో చేర్చుట. ఎన్నిలోకానుభవములు' చమత్కారములెన్ని? సత్యప్రకటనములెన్ని ? ఆతీరులు గమనింపుడు. ప్రాసలవలెనే ఉపమానములు గూడ కుప్పలు తెప్పలుగా దొరలి వచ్చి పడుచుండును.

"బ్రతుకున సుంకంబెఱుఁగక
స్వతంత్రరాజ్యమ్ము సేయు ప్రభువు వలె, పతి
వ్రతవలె సహజకవి వలెన్
సతతము సంతస మొసంగు సత్యవ్రతికిన్"

సుంకమాసపడని స్వతంత్రరాజు వలెను, సహజకవి వలెను సత్యవ్రతికి సంతసమిచ్చునట ! ఈ సమస్యలో కర్త సతతము అను శబ్దము. ఇది అవ్యయము. తెలుగున ముప్రత్యయము వచ్చినది. ఈ సతతశబ్దము త్రికాలార్థ గర్భితము. ఇది సత్యవ్రతికి సంతసమును గూర్చును. కాలమెట్లు కూర్చును? కాలా భిన్నమైన దైవము కూర్చును. దాసుగారు దేనినైన సహింతురుగాని అసత్యమును సహింపరు. సరిగా తిక్కన్నగారి తీరు కూడ ఇట్టిదే! వీరిరువురు వ్యాసహృదయ మెఱిగిన వారు.

"నడవడియను మున్నీటిం
గడవంబెట్టంగ నోడకరణిం దగి తా
నొడ గూడుననిన సత్యము
గడచిన గుణ మింక నొండు గలదే యరయన్—
"సర్వ తీర్థాభిగమనంబు సర్వవేద
సమధిగమము సత్యమ్ముతో సమముగావు"

ఇది సోమయాజిసూక్తి. ఆసూక్తికి ఈ నూరుపద్యములు వివరణము. అని తాత్పర్యము. సత్యవ్రతి హృదయము స్వతంత్రప్రభువు వలె నిర్భీకమై, పతివ్రతవలె ధర్మాధారమై, సహజకవితవలె సత్యానంద

మయమై యలరారుటలను చక్కగా చిత్రించినాడు. ఈ ముప్విధము లైన యానందములు చిదచిదీశ్వరానంద సహ్రవతములు. దాసభారతి చిత్రముగా మహావిషయములను పాఠకహృదయముల హత్తించును.

అసత్యవచనము తేలుకాటువలె కన్పించకుండ మిక్కిలి బాధించునట. ఆ బాధ ఓర్వరానిది. అపుడు మంత్రమహిమ కావలెను. అనగా అసత్యములాడువాడు వానిత్రోవన వాడు ఇచ్చవచ్చిన దబ్బర లాడుచు పోగా అవి తేలు కాటువలె సజ్జనులను బాధించి తీరునుగదా! అప్పుడు అసత్యములు విన్నవాడు నిదానించి యాలోచించవలెను. మంత్ర శబ్దమునకు దేవతా విషయక వర్ణాత్మకత్వమేగాక ఆలోచనమన్న యర్థము నున్నది. ఆలోచించి నిజమెఱిగిన వానికి మంచి సంతోషమే కలుగును. దుర్బలుడైన వానికి పుండు లేచిన అది క్రమముగా వ్యాపించి ప్రాణాపాయము కలిగించినట్లే అనృతవాక్యము ప్రాణహాని కలిగించి తీరును.—అసత్యము మెల్లగా చోటు చేసికొని క్రమముగా రోగము వలె వ్యాపించి పుండయి ప్రాణములు తీయుననుట అనుభవ దూరము కాని విషయము.

కొన్నిలోపములను నిర్భయముగా చాటెడి ధైర్యము దాస భారతి సొమ్మే!

"క్రతువు మిషపెట్టి ధనముల
నతి నిపుణతఁ జెనటి కూర్చి యాలికి నగలన్
మితి మీఱఁ బెట్టి పొలియఁగ
సతతము సంతసమొదంగు సత్యవ్రతికిన్"

వీరిహృదయము హింసాత్మకములైన క్రతువులను మెచ్చదు. వీరి వాఙ్మయములో పెక్కుచోట్ల నీ విషయము ప్రస్తుతము. హింసారూపదోషమే గాక, యజ్ఞము మిషతో సంపాదించి దానికై వినియోగింపక భార్యకు నగలు చేయించుకొనువాడు ఎన్నడేని నీచముగా మరణించునట!—అపుడు సత్యవ్రతికి సంతసము.

"యతి వేషమ్ముం గైకొని
మతిహీనుల చెదరగొట్టి మాటున దంభం
బతిభోగముల కృశింపగ"—సత్యవ్రతికి సంతసము.

అదికిన బూజెవ పట్టెలు, ఉదికిన మడివోవతి గాత్రులు; నదీ స్నానాదులు సత్యముతో సమములుగావు. అని వీరి సత్యాసన్నిహిత సిద్ధాంతము. మత దంభముతో కావించెడి చక్రాంకితములు; హోమ వ్యాజమున కావించెడి పశుహింసలు సత్యఫలము నీయజాలవు. ఇది వీరి సిద్ధాంతము.

ఇట్టి క్రమముతో నీ వంద పద్యములు సమస్యా పూరణ రూపముతో శతకమై నీతులను ధర్మములను లోకమున కందించు చున్నవి.

ఇవి పంచశతిలోని విషయము. దాస పంచశతి లోకతత్త్వమును దైవతత్త్వమును మానవ మనస్తత్త్వమును చక్కగా చిత్రించినది. దాసు గారు చిత్రింపలేని దేదియు లేదని నానమ్మిక. ఎంతటి మహావిషయమున నైన అలవోకగా ప్రస్ఫుటింపజేయుగలరు. ఇది పుంభారతీ స్వరూపము. నానా విధరసవత్కలా సర్వస్వ మణి మంజూష దాసుగారు. ఒకపుడు బ్రహ్మకును సరస్వతికిని ప్రణయ వివాదము పొసగినది. బ్రహ్మ కొంచెము తొందర పడినాడు. సరస్వతి కొంచెముగా గర్వించినది. ఎవరి ఆత్మ విశ్వాసము వారిది.

'నాయవి నాల్గు మోములు' అన్నాడు 'అవునా' అని అవహేళ నాభివ్యంజక మందహాస మొలికించినది. 'ఎటు ముద్దిడెదవు?' ఇది బ్రహ్మ ప్రశ్న. ఇప్పటికి బ్రహ్మమాట నెగ్గినట్లే యున్నది. విజయ సూచక మందహాసమున చేసినాడు. సరస్వతి యనంత ముఖయన్న సంగతి ఆసమయమున బ్రహ్మ మనస్సునన మెదలలేదు. 'అనంత ముఖన్ ననునెట్లు ముద్దిడంబోయెదో' వాణి పరిహాసించినది. అపుడు చతుర్ముఖుడు గితుర్ము

ఖుడైనాడు. ఎవ్వరికిని జెప్పికొన వీలులేదు. గృహకలహము, అందును ప్రణయకలహము. ఉన్నట్లుండి నలువ నారాయణదాసైనాడు. సరస్వతి సిగ్గు బరువున తల వంచినది. జితాస్మియన్నది. ఇది దాసత్వము. ఇది మధుర సరస్వతీ మనస్సరోవర వికసిత పుండరీక మధుర మాధ్వీక ప్రపంచము. బ్రహ్మ ప్రపంచములను ఉపాదాన కారణ సామగ్రీ సముల్లాసముతో చిత్రింపగా; మధుర సరస్వతి మనోహర రసభావ ప్రపంచమును సృష్టించి ముగ్గురు మూర్తుల విలాసములను చిత్రించినది. ఈ చిత్రణ అపూర్వచిత్రణ. రసవత్కల్పనా పరమోదాహరణ భూమి. కవి సహృదయు లక్కడనే కదా విశ్రమించుట.

దాసుగారట్టివారు. దాసభారతి యిట్టిది.

"ప్రాంశులభ్యే ఫలే లోభా దుద్బాహురివ వామనః

అన్నట్లుగా నాకు మిగిలిన పనికి నేను బూనితిని. ఎంత నిర్వర్తించితినో? కలనో? నేనెగఱుగను. పెద్దల యాదేశమును సంతరించితినన్న సంతోషమేగాని వేరు కాదు. సమగ్ర సందర్శనము చేయలేక పోతినన్న బెఱుకు నాకులేదు. శ్రీవిశ్వనాథ సత్యనారాయణగారే యిట్లన్నారు.

"ఈయఖిలమ్మునందు. బరమేశ్వరుం డెట్టుల నిల్చియుండెనో
ఆయఖిలమ్ము వచ్చి తనయంతన నుండెన ఆదిభట్ట నా
రాయణదాసులో హరికథా కృత భారతి సర్వశిల్ప వి
ద్యాయుతి సంస్కృతాంధ్రముల యాకృతియై పెఱమూర్తులై మఱిన్"
అంతవారట్లనగా నేనే మనగలను?

దాసభారతిని వర్ణింతు నందునా? మధుర సరస్వతి మాధుర్యము సగ్గించి మూగవోవనో?

నాయుపి నాల్గు మోము 'లవునా'? 'యెటు ముద్దిడె' దంచు నల్వ ఆ
ప్యాయముగా హసింపగ,—'అనంతముఖన్ నను నెట్లు ముద్దిడం

బోయెదో' అంచు చెల్వనగః 'ముద్దిడెదన్ గను' మంచు చల్వ నా
రాయణ దాసుగాగ—త్రవనందు సరస్వతికిన్—నమస్కృతుల్

ఇక సెలవు.

అది బ్రహ్మ సభ. ఉషః కాలము.

ఆ ప్రదేశము చూచిన గురుతు నాకులేదు. ఏదో చిత్రమైన ఒక అనుభూతి. అట తమస్సులేదు. దుఃఖము లేదు. అలుపులే దు. ఆత్మానంద కరమైన ఒక సన్నివేశము. దూరదూరముల నుండి ఉదాత్తానుదాత్త స్వరిత మనోహరమగు వేదధ్వని వినిపించుచున్నది. ఆధ్వని తరంగములలో నాయాత్మ మంద పవనడోలా విహార సంతుష్ట కుసుమసుకుమార పరిమళ రేఖవలె పరవశించుచున్నది. అది సారస్వత మూర్తులు కూడిన ఒక సభ.

ఏ దేశమునందేని ఏభాషయందేని విద్రోహాత్మకములైన పరిణామములు ఏర్పడినచో నట్టి సభ జరుగును. ఆ సభకు సర్వవేదాధికారి యగు బ్రహ్మయే అధ్యక్షుడు. శ్రీవైకుంఠమున పరమాత్మకు నిత్య సేవా విశేషముల నిమగ్నులైనవారు సైతము ఆసభకు వత్తురు. అది ఆసభతీరు. ఈ విషయమంతయు నాకంటె ననుభవముగల పెద్దలు చెప్పుకొనుచుండగా నేను అచటనే వింటిని. ఆ సభను తప్పక దర్శింప లెనని యుత్కంఠ పెరిగినది.

ఎంత నడచినను ఆసభ దగ్గరమైనట్లే యున్నదిగాని దూరముననే తోచుచున్నది. తేజోవేగముతో తొందరించితిని. ఆసభ తీరు ప్రదేశము వద్దకు చేరితిని. నావంటి వారు చాలమంది సభా సందర్శన సముత్కంఠతో వచ్చిచేరిరి. వారందరు ఎన్ని దేశములవారో ! ఎన్ని భాషలవారో ! చెప్పలేను.

గంధర్వులు కిన్నరులు కింపురుషులు మొదలగువారు విచ్చేసి నట్లు రామాయణభారత గ్రంథములలోని వర్ణనలనుబట్టి వారి రూపులనుబట్టి గ్రహించితిని. మందాకిని చామీకర తామరస గంధబంధురోదారములగు దివ్యవాయువులు నూతనోత్తేజమును కలిగించినవి. పుణ్యప్రవాహముల స్నానములు చేసినట్లైనది.

అంతలో "సతత్సమగాయన్నాస్తే." మొదలుగా తైత్తిరీయమునందలి విధానముతో సామగానము ప్రారంభమైనది. ఋషులు దేవతలు వరుసలుగా వచ్చి సభ నిండుచున్నారు. ఆ సభలో శాస్త్రార్థము ప్రారంభమై క్రమముగా కావ్య పరీక్షణమువరకు వచ్చినది. అపుడు నారాయణ తీర్థులవారు, జయదేవులు లీలాశుకులు, పోతన్న, రూపగోస్వామి ప్రభృతులు కొందరొకచో దర్శన మిచ్చినారు. కృష్ణలీలాతరంగిణి గీతగోవింద కావ్యములనుండి గానముచేసిన పిమ్మట తుంబురు నారదులు విచిత్రమైన ప్రశ్న వేసినారు. మోక్షమునకు శాస్త్రములు సాధనములా ? భక్తియా ? అని. అప్పటి వరకు తదేకబుద్ధిగా నున్న సభ కించిచ్చలితమై సమాధానమునకై బ్రహ్మనాలుగు ముఖములవైపు నిశ్చలముగా చూచుచున్నది.

బ్రహ్మ నాలుగు మూలలు కలయజూచినాడు.

ఎక్కడనుండియో శంభో యను కేక వినిపించినది. అది మానవమాత్రులైన వారి కంఠమునుండి వచ్చెడి ఆర్తితో నిండిన కేక. ఆధ్వనియే వాయుతరంగములలో తారాడినదో ఆ వాయుతరంగములు సభలో వ్యాపించినవి. ఆగాలితాకిడికి వీణలు మ్రోగినవి. మద్దెలలు ధ్వనించినవి. తంబురలు శ్రుతులు సరిచేసికొన్నవి.

అంతలో నొకమూర్తి ప్రత్యక్షమైనాడు. పెద్దమీసాలు. గిరజాల జులపాలజుత్తు పీనకవాట వక్షము. మాంసల వృషస్కంధము. పీవరాజానుబాహుభుజములు. ఫాలభాగమున కుంకుమబొట్టు. నడుమున

కాసె. చెంగావి పట్టుపుట్టము. కాళ్ళ గజ్జియలు. పురుష మోహనాకారమైన ఒకవ్యక్తి.

ఆ సభయే నారాయణదా సనిపించినది. ఒక యామమాత్ర కాలము సంస్కృత భాషలో హరికథామృతమును వర్షించినదా మహా పురుషమేఘము. బ్రహ్మ నాలుగు ముఖములతో నెనిమిది కనులతో మహానందము నభివ్యక్తము చేసినాడు. వారి యన్నదమ్ములు వచ్చినారు. ఎప్పుడో తాను మహాశుద్ధోరణిలో వ్రాసిన చెప్పిన పంచశతిని వినిపించినా మహాకవి. ఆసభకు తెలుగుతోనంత పరిచయములేదు. సంస్కృత సమాసముల నానందించి మెచ్చినారు.

ఆదర్శనము దర్శనమే! నేను దార్శనికుడనుగానుగదా! సంగీతమా! నాట్యమా! వీణావాదనమా! మృదంగనిస్వానమా! కవిత్వమా! శాస్త్రతత్త్వ వేతృతయా! హరికథా రచనమా! ప్రవచనమా! అచ్చమైన సారస్వతమూర్తి దాసుగారు. పనితనముల గలిగిన శిల్పదర్శనముకంటె నీదర్శనము పరమోదాత్తసుందరము.

చిత్రము! మరల వెళ్ళునపుడు వారు జయదేవాది మహా పదకవి సమూహములో నడచుచున్నారు. నేను 'దాసోహ'మంటిని. 'నారాయణ దాసోహ'మన్నారు వారు. ఒకని మేషము వారునన్ను, నేను వారిని తెప్పవాల్పక చూచికొంటిమి. ఇపుడు మీ శతకములకు పీఠిక వ్రాయుచున్నానంటిని. చిరునవ్వుతో దాసదర్శనమైనది గదా అన్నారు. ఇది దాసదర్శనమైనది.

నాయందలి నిర్వ్యాజ ప్రేమతో ఆదరముతో ఈపీఠికారచనా గౌరవమును నాకు దక్కించిన శ్రీ కర్రా ఈశ్వరరావు గారికి ఆజన్మాంతము కృతజ్ఞుడను. ముద్రాపకులు శ్రీ కర్పూరపు రామకృష్ణ మూర్తిగారు ముద్రాపకప్రశస్తి కర్హులు.

"సరస్వత్యాస్తత్త్వం కవిసహృదయాఖ్యం విజయతే"

కోగంటి సీతారామాచార్యులు

శ్రీ

సూర్యనారాయణశతకము

మ॥ ప్రత్యక్షంబుగనీవులోక మలరింపం బెంపఁద్రుంపంబళీ
నిత్యంబుంబొడఁ గాంచుచుండి యుజనుల్నీ భక్తులైయుండఁబో
కత్యంతంబును లేనిదైవముల నూహాంబన్ని సేవింతురో
స్తుత్యప్రాభవయే మొకో భువనబంధూ సూర్యనారాయణా॥ 1

మ॥ అరవింద ప్రియనీవుదూరముగు నద్దయ్యయ్యోద్యదు ర్ధాంతదు!
స్తర ఘోరాంధతమిస్రమగ్న మయిభూతవ్రాతమా పత్పరం
పరలబొందును నీదుతత్వమెడలిం పన్సర్వమున్మ్యా న్యమౌ
నరయన్నీ వెచరాచరంబులు మహాత్మా సూర్యనారాయణా 2

శా॥ జారులోప్చోరులు విద్రలుంగలలు కాసల్వాతరోగంబులు
న్మారక్రూరశిలీముఖ ప్రబల సంతాపంబులున్ ఘోఘూర
కారావంబులు దిగ్భ్రమల్మకిదురూహల్పిడలుం బూచులు
న్నీరమ్యాతపమందుఁగల్గ పెటుతంద్రీ సూర్యనారాయణా॥ 3

మ। వనజంబుల్కనువిచ్చిచూడఁ గలువల్వాఁడన్దమంబూడఁజె
ల్మివిజక్రంబులుగూడఁ దెమ్మెరలకుల్లేఁదీగెలల్లాడవే
డ్కనునానావిధపక్షి సంఘములు పాడన్దాపసు ల్వేఁడనీ
వనురాగంబునఁ దూర్పునంబొడమెతయ్యా సూర్యనారాయణా॥ 4

మ॥ నలువైనంభువిలోనఁజూపి పరిమాణం బెంతయోకల్గుచు
క్కలతుంజాటొనరించి భూమిజలమింకంజేసి ధారాధరం
బులమింటం గలిగించి శూస్యముసకుం బొల్మెరఁగల్పించురా
యెలమిన్నీకర కౌశలంబహహమాయీ సూర్యనారాయణా॥ 5

మ॥ తమముంగొట్టు ఫిరంగిగుండయవధూతల్పోవుక్తై వల్యగే
హమణీవృత్తనిదానమా సకలరో గారణ్యదావాగ్నిచ
క్రమమందేహధరాధర ప్రబలవజ్రంబా త్రిమూర్తి స్వరూ
పమయింకెట్టులవిన్నఁబిల్వఁగనప్పా సూర్యనారాయణా॥ 6

మ॥ అవురాయెఱ్ఱమటాబుపోల్కినుదయాస్త్రాద్రిద్వయిం దేరివి
న్నవిలోకింపఁగవచ్చుఁదక్కినభమందుంజూడశక్యంబుగా
దువివేకింపఁగబాల్యవార్ధకము లెందుంజల్లగానుండియి
బ్బువిసంతాపముఁజేయలేనిదివిజంబో సూర్యనారాయణా॥ 7

మ॥ విరతంబున్నినుఁగొందఱజ్ఞజనులగ్నిద్రావకంబంచుఁగొం।
దఱులోకాయతనేత్రమంచుమఱికొందర్తప్తసౌవర్ణభా।
సురగోళంబనికొందఱుస్ద్యుమణివంచుంబాపురేపోల్చుచుం।
దిరిజాత్యంధులుదంతినాధువలెఁదండ్రీసూర్యనారాయణా॥ 8

మ॥ తొలిరంగెద్దియు లేవినీకిరణసందోహంబువాశ్శీకరం
బులనానావిధవర్ణయుక్తమగునప్పోల్కి విన్నిరాకని
ర్మలనిర్లేపితనిత్యకేవలపరబ్రహ్మంబునీవయ్యుని
మ్మలమాయఁబలురూపులంజెలఁగెదట్పోసూర్యనారాణయణా॥ 9

మ॥ ఉదయాద్రిన్నినుఁజూచినంతవెఱనెంతోపాఱుచీఁకట్టువెం
టఁదగుల్నీ। పథకోడివావిదగుకూనల్పాదుంనన్నిడక్రై
యెదుగన్వావివిరేయితల్లికడకో హూతూర్పునంబంపునీ
దుదయన్నాతరశూగణింపగుణసింధూసూర్యనారాయణా॥ 10

మ॥ సహజంబెవ్వరికై నవృద్ధియునునాశంబంచుసూచింతువీ
వహహాతూర్పునఁబుట్టిపశ్చిమమునంతస్తంబునుంబొందిప్ర
త్యహముల్లోకవిశంబనార్థమయినిత్యాద్వైతభావంబుస
గ్రహవౌహ్వారియువేసకాఁడవయియన్నాసూర్యనారాయణా॥ 11

శా॥ నీవొక్కండవనాదికారణుఁడవున్నీమాయసంభూతులౌ
జీవుల్రజ్జువునందుసర్పమటుయోచింపంగనిత్యప్రమో
దావష్టబ్ధజగంబునందుభ్రమచేనత్యంతమున్శోకము
న్పొందింతుర్తెలివందియుద్దెలియకబ్బాసూర్యనారాయణా॥ 12

మ॥ ఒకచోమందతయొక్కచోసమతవేరొక్కంటఁదీక్ష్ణత్వమిం
కొకచోనన్నియునుంగ్రమంబుగసదాయొక్కొక్కచోఁగల్మియు
న్బ్రకటాభావమదృశ్యదృశ్యగతియున్బ్రాపించుజ్ఞానంబునీ
యకలంకద్యుతిమాడ్కినిజ్జగతినయ్యాసూర్యనారాయణా॥ 13

మ॥ కమలాళిన్వికసింపఁజేయునెశశృంగారంబుహాస్యంబుదు
ర్దమమందేహతమిస్రమారణమునన్రౌద్రాద్భుతోద్వీరసం
క్రమభీభత్సభయానకంబులులసత్కారుణ్యముందావకీ
నమహాభక్తులయందునస్తగిరివొంతన్వాంతభావంబునీ
వమరంజేయుదునిత్యనిర్గుణుఁడవై హాసూర్యనారాయణా॥ 14

శా॥ నీకంటెన్మఱివేరులేదయినవిన్నేనీవునానావిధా
స్తోకస్థావరజంగమాఖిలజగచ్చోద్యంబుగాఁబన్నుచు
స్వీకన్సత్వరజస్తమోగుణములన్గ్రీడింతువాహాకల
ల్లోకంబెల్లమనంబెయైనగతినెంతోసూర్యనారాయణా॥ 15

మ॥ తథమాసీదగుదివ్యతత్త్వమిదమిత్థమ్మంచుయోజింపనె
వ్వరికైనన్మఱియూహసేయుకొలఁదిన్బల్మాఱుసందిగ్ధమౌ
నరయన్నెమ్మదిదీనినిశ్చలముసేయన్రాదుగాలోమము
న్నరినిల్పన్వశమెట్టులాత్మజనరక్షాసూర్యనారాయణా॥ 16

మ॥ సరవిన్మేఘములందుఁజంచలతనక్షత్రంబులన్దేజము
న్మఱియున్వేఁడిమిజాతవేదునెడజ్యోత్స్నాపూరముంజంద్రునం

దురహంకారాదిక్రియునేత గోళములయందున్నెక్కువర్ణంబుల
ద్దిరభూతంబులఁగల్గునీవలనఁగాదే సూర్యనారాయణా॥ 17

శా॥ ఏకేమేకయనట్లు సంసృతిమదీయేచ్ఛాకృతంబయ్యునా
శాకల్పించెను శోకబంధమననేలా మెట్టు వేదాంతిపీ
వేకార్యంబును గారణంబనుచు విన్నే నిత్యముం గొల్చునీ
యాకారంబున భక్తుఁడుండఁ బరమాత్మా సూర్యనారాయణా॥ 18

మ॥ మనసన్దర్పణమందు మాత్ర మెతలంపన్మూడవచ్చున్జగం
బను బల్మాటుసుషుప్తిదావి వెను వై పూర్వోలికాన్యాకృతి
న్గనుపర్చున్మతిదృశ్యమిద్ది మృగతృష్ణావైఖరిన్మాయయౌ
ననఘా నీవెనమస్తసాక్షివి మహాత్మా సూర్యనారాయణా॥ 19

మ॥ సరిగా బౌద్ధులు విన్నభావముగ హంసల్పత్తుగాఁదార్కికు
ల్పరమాణుస్థితిగా బహుప్రకృతిగాఁ బల్మాటు సాంఖ్యుల్పదా
ధరమీమాంసకులెల్లఁ గర్మగఁ బరంధామంబుగా యోగులం
దురు నేనో మతినీవె సర్వమవియందున్సూర్యనారాయణా॥ 20

మ॥ పరఁగన్జీవులు సంచరింతురధరోర్ధ్వప్రక్రమత్వంబుగా
నయన్వొండియు నామరూపములు శూన్యంబంచు సూచించుఁ ద్వ
త్కరముల్గ్రంగడగ వింటి కొప్పుదగు రంధ్రప్తోమముం జొచ్చియ
ద్దిసభ్రాంతాణు పరీవృతంబులయి ధాత్రిన్సూర్యనారాయణా॥ 21

శా॥ నీభక్తుం డగువాఁడెరూపబలశాంతిస్థైర్యలక్ష్మీయుతుం
డౌభావింపఁగ సర్వభూతసముఁడౌ నత్యంతసత్యవ్రతుం
డౌళవ్యప్రతిభాన్వితుండగు వదాన్యశ్రేష్ఠుఁడౌ ఖ్యాతపూ
తాఖిఖ్యుండగు దీర్ఘజీవియగునన్నా సూర్యనారాయణా॥ 22

మ॥ తలఁపన్వేళ్ఆవితానని జగమసందర్భంబుగా నిత్యని
ర్మలసంపూర్ణ నిరీహ నిర్గుణపరబ్రహ్మంబు నీవయ్యుని

ట్టులగావించెదవన్ననమ్మకమదెట్టుల్దోఁచులోకంబుల
న్నలుపన్జిత్తముకన్నకారణమెదన్నాసూర్యనారాయణా। 23

మ॥ అనయంబార్తులఁ బెంచుఁగల్గి వలుకండన్యాయవిత్తార్జనం
బును గైకోఁడు పరోపకారమును సల్పున్ బద్దలం జేరిన
ద్విసయంబున్గనుపర్చుభూతసముఁడౌఁ దెల్లంబు గాసీయశ
మ్మునుగీర్తించుఁదరించుసజ్జనుఁడు బాబూసూర్యనారాయణా॥ 24

మ॥ దయతోఁ బ్రాణులనెల్ల నాత్మవలెసందర్శించుచుస్సాధుసం
చయముంగొల్చుచుసూనృతంబనుచుయుష్మత్పాదపంకేరుహ
ద్వయమున్మిక్కిలిభక్తిమైసతతముధ్యానించుపుణ్యాత్ముఁడే
భయమున్బొందఁడునీకృపామహిమనప్పాసూర్యనారాయణా॥ 25

మ॥ సరిగాసంపదగల్గినప్పుడుమహాసౌఖ్యోన్నతిం బొందిప
ల్మఱునీసర్వజగంబబద్ధమనిసంభాషించువేదాంతియ
ద్దిరకష్టంబులువంతవచ్చునెడనార్తింగుందిసంరక్షకై
పరులన్వేఁడువివేకముందొలఁగియప్పాసూర్యనారాయణా॥ 26

శా॥ నీకంటెన్మఱిదిక్కు లేదువడినానేరంబులన్నెంచియీ
లోకంబందుననంజిరంబువిచియేలోపంబురానీకనన్
నీకీర్తింబ్రకటించవిమ్మికడువిన్నేనమ్మికొన్నాఁడనే
నీకుంబిడ్డఁడసుమ్ముజ్ఞాపకముగొంటేసూర్యనారాయణా॥ 27

శా॥ నీదాసుండగువానికాపదలురానేరావుకష్టబ్బిన
న్నాదినీళులువిల్వనట్లువడినెంతో దూరమైపోవుత్వ
త్పాదాంభోరుహచింతనౌషధముదప్పన్లేదుపాయంబువే
రేదైనన్భవరోగమూడ్చుటకుఁదండ్రీసూర్యనారాయణా॥ 28

మ॥ అకలంకంబగునీమహామహిమనత్యంతప్రమోదంబుతో
సకలశ్రోతృసుఖావహంబుగలసత్సంగీతసాహిత్యభ

వ్యక శొకల్పనఁ జేయుదాసులకుదీర్ఘాయుళ్శుభారోగ్యము
ల్పరికటాభీష్టములన్నియుంజెలఁగనీరాసూర్యనారాయణా॥ 29

మ॥ తొలఁదొ_త్రన్నవితాదిభోగములివెంతోబల్సుఖాభాసము
త్రిలఁపంగాక్షణభంగురంబులటుమీఁదన్దీర్ఘదుఃఖాకరం
బులటంచుంబలుమా తెఱింగియునుసమ్మోహంబుతోమానలే
రిలనాబోటులిఁకెట్లుకాచెదవొలెంద్రశ్రీసూర్యనారాయణా॥ 30

మ॥ కట్టామూర్ఖుఁడఁదామసుండదురహంకారుండసజ్ఞుండనే
విట్టుల్చేసునఁబద్ధగ్రుస్తిపలువ లైద్ధావినాదెంబుగ
న్వెట్టంజాలక దేహయాత్రగొనుచుంటిన్మోహశోకంబుల
న్పట్టల్లాడుచునెట్లుప్రోచెదవొతంద్రశ్రీసూర్యనారాయణా॥ 31

మ॥ బంద్రాతిన్గరఁగింపఁజాలెదుఘనధ్వానంబుతోభాస్కరా
పుంద్రాంచన్ముఖపద్మనీదుయశముల్ప్రెల్పారఁకీర్తించున
న్వేంద్రంబొకఫమంటనీకకరుణన్వీక్షించిరక్షించుమో
జంద్రశ్రీసంశ్రితలోకబాంధవమహాత్మాసూర్యనారాయణా॥ 32

మ॥ అయయోనీవయిభక్తినామదిదృఢంబైనిల్వకుంటన్గదా
మెయికింగొంచెముబాధగల్గునపుడిమ్మైమర్త్యభైషజ్యము
న్నయమూధాత్ముఁడనైకొనన్వలనెవావ్వానీవుగాకెవ్వఁడా
రయవైద్యుండుభవాధిమాన్పుటకునౌరాసూర్యనారాయణా॥ 33

మ॥ అవురాసర్వచరాచరేశుఁడవువిత్యానందతేజోమయుం
డవుకారుణ్యపయోధివంచువినువేశ్కన్నమ్మకొన్నాఁడన
న్నవిలోకింపుమచల్లగాభయములన్బోఁదోలునీకన్నది
క్కెవరున్నారుమొతాలకింపుటకుఁదంద్రశ్రీసూర్యనారాయణా॥ 34

శా॥ నాభీతిందొలఁగించిపక్కనసునన్నవ్వించినావద్దిరా
నీభక్తావనచాతురింబొగడఁగానేనెంతవాఁడన్నతీ

లోభుండంగడు మూఢుఁడజ్ఞపలుఁడన్లోకేశపద్మాపతీ
నీభృత్యుండననన్ను నేమఱకుమీ శ్రీసూర్యనారాయణా॥ 35

మ॥ వర్షంబున్నియతనియకాకసమున న్వాశ్రంబుగా వారిదో
త్కర్షంబుం గలిగించెదేలనిటులబ్ధశ్రీవిధానంగడున్
హర్షంబుం జెడి ప్రాణులెండెడుఁదద్వర్ష ప్రక్షించుమా తండ్రి బ్ర
హ్మర్షిప్రస్తవనీయమానకరుణాఢ్యా సూర్యనారాయణా॥ 36

మ॥ నెఱినీలీలకునై సమస్తజగముల్నీలోనఁగల్పించుచు
న్నరిగా వేదముఖంబునన్ప్రజలకున్నర్థ్యముం దెల్పుచు
న్మఱికూటస్థుఁడవైనపేదుపదపద్మంబుల్మదిన్గొల్చిన
న్దురితంబీపయిసంటనీకు శ్రితబంధూ సూర్యనారాయణా॥ 37

మ॥ జలమందజ్ఞతచేఁ జొరంబడి శ్రమన్జానున్న చీమన్గృప
న్వలమా తొడ్డన నైచినందిరుగ నాపంబద్దియుం జేరున
ట్లలదుష్కార్యములం దముగ్నననునీవెంతో దయన్దేల్చిన
న్నళిరా సల్పెద నేరముల్మఱియు నప్పా సూర్యనారాయణా॥ 38

మ॥ కలలో నీతగుదర్శనంబిడి మహాకారుణ్యముం జూపినా
కలరన్నీదు ప్రసాదమిచ్చితివి యీ హాకావిరూఢిన్నవ
ద్యలసత్శక్తిమహత్వముల్మగుణసర్వినామనవుల్నమ్మన
న్గెలిమిన్నా యెడదివ్యశక్తివిడుతం శ్రీసూర్యనారాయణా॥ 39

శా॥ నీరంబెంతయు లేని యప్పుడుకడున్నిశ్శబ్దమై ప్రాణిసం
చారంబేమియుఁ గానరాకమతివిస్ఫారంబునౌచోటవా
హూరంబబ్బ హతాత్మజ తులుముదంబుం జూపుచందాననీ
కారుణ్యంబున నార్తులందెదరు వేడ్కన్ సూర్యనారాయణా॥ 40

మ॥ యుక్తాయుక్తమెఱింగియున్విహతులెన్నో మార్లు బోధించినన్
నక్తంబుం దివము న్గృతాఘములకున్ సంతాపముం బొందియు

న్భక్తిన్నిన్భజియించుచుండియునుమానంజాలదున్సంగమా
పక్తిన్నన్విడఁకనైనఁబ్రోవుత్రితంజెసూర్యనారాయణా॥ 41

మ॥ పెనుకొండం దలఁక్రిందఁ బెట్టికొనియుం బ్రాలకై దేవులా
డునటుల్నామకచిత్తపద్మమునఁ నెప్డున్నాపుకొన్నట్టివి
న్నునజస్రాశ్రితపక్షపాతునిఁ బంధున్నానియారోగ్యమి
మ్మనినేమర్త్యక్షిషక్యులన్దఁ జనేలా సూర్యనారాయణా॥ 42

మ॥ శిష్టాచారముసల్పఁ జేసుమఱిదుశ్చేష్టల్విడన్జాలబల్
నష్టంబొందినఁ బెద్దబ్బులదేహంబుంగ మిన్నిల్పలే
నిష్టంబుండియుఁ దెన్నొటింగియుసుదుర్వృత్తిన్వడినామనే
గష్టాత్ముండనుగాచెదెట్లునను వింకసూర్యనారాయణా॥ 43

మ॥ సరిగానీదగుభక్తుఁ డెంతయుయధేచ్ఛన్సర్వభోగంబుల
జిరకాలంబుసుఖించిశాశ్వతయశశ్రీఁగాంచియంత్యంబుగ
న్ధరవైదానణిమాదివైభవములన్గన్పట్టియాపిమ్మట
న్మరిసీలోనలయంబుఁ జెందఁగలఁడన్నా సూర్యనారాయణా॥ 44

మ॥ సకలజ్ఞానముగల్గఁ జేయఁగలయాచార్యుండు నీకంటెవే
రిఁకలేఁడంచుభవత్పదాంబుజములన్వ్యాత్పీఠమందుంచిన
మ్మికతోడంభజియించుదాసులకువిమ్మీసర్వవేదోరుశా
స్త్రికళానైపుణిలోకులద్భుతముఁ జెందన్సూర్యనారాయణా॥ 45

మ॥ ధరణిన్నీపదభక్తియందలిమహత్త్వంబిట్టిదంచెల్లపా
మరకోటిందెలుపంగనిన్వరములంబ్రార్థించితింగానియ
ద్దిరనీదాసునికైహితార్థముబ్రతిన్సల్పకవెట్టుభం
భరమున్గృత్రిమపుష్పముల్దనుపునప్పాసూర్యనారాయణా॥ 46

మ॥ తనరంగాభువనైకసుందరవధూదంతచ్ఛదాస్వాదనం
బునకైకాదుత్రిలోకరాజ్యవిభవంబుంబొందఁగాఁగాదుశా

స్త్రీవిరూఢప్రతిభావిశేషముగుసత్పుణ్యోకికాదక్కటా
వినుసత్యంబుగఁజూడకేడ్చెదనుదండ్రీసూర్యనారాయణా। 47

మ। అరయన్మానుషజన్మమందుఁగలదుఃఖాగ్నింగడున్వేపెడు
న్నరిగానైహికభోగవాంఛయనునాజ్యంబట్టులౌటన్భవ
త్కరుణావృష్టివిమామకీనభవసంతాపంబుఁజల్లార్చిన
న్వరగాఁబ్రోవుమునీకుమ్రొక్కెదనుదేవాసూర్యనారాయణా. 48

మ। అవవిన్మానవజన్మమందుఁగలసౌఖ్యంబెన్నఁగానెల్కతో
కవిధానంగడుసన్నమౌఁదుదకుదుఃఖంబెక్కువౌనేటిపా
ర్థువశెగ్గావునమామకానుభవమాలోచించిసంసారవా
ర్ధివడిన్గాఁపెదనీకృపాతరణిచేశ్రీసూర్యనారాయణా॥ 49

మ। ధనమారాదదురాశపోదుపరతత్త్వజ్ఞానమాలేదయా
వనమానిత్యముకాదువార్ధకమునన్వామాక్షియాఁజేదుజీ
వనమాయెన్నఁగఁబాదుదుఃఖములకుంబల్మాఱటుల్గావున
న్నినునేఁగొల్తునిఁకేలవాదుదయఁగన్మీసూర్యనారాయణా॥ 50

మ॥ తనరంగాఁబరిపూర్ణభావమునమద్బాల్యంబుపోవవ్వినూ
తనమౌయౌవనసన్నిపాతదశచేతభ్రాంతచిత్తుండనై
తినయారేవయసిప్పుడున్మృదురనెంతేబుద్ధియన్నట్లుట
క్కునుగన్పట్టుచిఁకేమిసేవగుదునోకోసూర్యనారాయణా॥ 51

మ। అవురాగొంగశిలోనఁదించుఁదలపోయన్వెంద్రుకల్లైక్కనే
యుఃవిధిందప్పుబపట్టుచుంద్రుకడునన్యోన్యంబువిభ్రాంతులై
యవనింబందితమానులౌఱములుమాయాకల్పితంబైనయీ
భవమందెట్లువివేకమబ్బుఁగలదబ్బాసూర్యనారాయణా॥ 52

శా। నీవేదిక్కనినమ్మిసర్వమునకున్నీపైభరంబుంచియే
త్రోవన్వేవునెఱుంగఁబోకజగమందున్గ్రుమ్మఱంబూనిత్వ

త్సేవావైభవమిట్టిదంచు ప్రజకున్దెల్పంగయత్నించున
న్నీవెల్లిష్టములిచ్చిప్రోచెదవౌతంద్రీసూర్యనారాయణా॥ 53

శా॥ ఇమ్మాడ్కిన్నవదీయనామసుధ గ్రోలింపన్నదాతుచ్ఛభో
గమ్ముంజిత్తముగోరుమోదకమువేడ్క న్మెపశ్వానంబఖా
దమ్ముందబ్బుచుమెక్కనేసునటులిద్ధాత్రింభళీనైజప
ర్మంబున్మానుపనేరశక్యంమహాత్మాసూర్యనారాయణా॥ 54

శా॥ ఉత్సాహంబునఁదావకీనయశమెంతోలోకులువొప్పంగను
ద్యత్సంగీతకవిత్వవైభవముచేతంజాటఁగాఁబూవితి
న్మాత్సర్యంబుదొలంగియెల్లప్రజనన్నన్నించునట్లీవుబ
ల్వాత్సల్యంబునఁబ్రోచుచుండునదియుప్పాసూర్యనారాయణా॥ 55

మ। గుటిగానిన్నుజియింపకెందుకిటులంగొంతెమ్మకోర్కుల్మతి
న్మతిదుశ్చింతలులేనిపోనియనుమానంబుల్వృథాచేష్టల
ద్దిరనావశ్యముగాకయెంతయునుమచ్చిత్తంబుగల్పించెడి
న్వరిగానీయెడదీవిఁద్రిప్వమికనైనసూర్యనారాయణా॥ 56

మ॥ సమతన్లోకులకెల్లభూతదయయున్సత్యంబుబోధించుచు
న్రమణన్నీదగుకీర్తిరాల్గరఁగగానప్రౌఢిచేఁజాటుచు
న్స్వమదంబొప్పఁబరాంగనావిముఖవెన్వర్తించుచున్బహ్మచ
ర్యమునేసల్పెదనాకుఁదోడుపడుమన్నాసూర్యనారాయణా॥ 57

శా॥ ఔన్నత్యంబెదవొందనీవిమలదివ్యాకారముంజూపినా
కెన్నండీవతయంబొసంగిమతినాయిష్టంబులందీర్చెదో
చిన్నప్డేవినునమ్మకొంటినికనీచిత్తంబునాభాగ్యమో
యన్నావేల్పులమిన్నలోకములకన్నాసూర్యనారాయణా॥ 58

మ॥ భళిరాయెన్నివిధాలఁజూచిననునీపాదంబుదక్కన్యమి
య్యలలోఁజింత్యముకాదటంచెఱుఁగఁబోకెంతేవృథాయాసము

న్పలుమోసంబు దురంతశోకముఁదు దిగ్గావించు కాంతాధనం
బులకాసింతురునన్నుఁ జోటజనులబ్బో సూర్యనారాయణా॥ 59

శా॥ విష్కాపట్యము చెల్లఁబోదకటయీ నిర్భాగ్యచిత్తంబునం
దుష్కార్యంబులలో నవంచిపయి కెంతో నక్రనైచ్యంబుల
న్మిష్కాప్రేమయు గూన్యహస్తములు నెందుఁజూపకుండనమ్మహా
నిష్కావ్యక్షతఁ బొందరాదుగద తండ్రీ సూర్యనారాయణా 60

మ॥ ప్రతిపాదంబు ప్రమాదయుక్తమయి యెప్పట్లన్దుర జ్ఞానసం
యుతమౌచున్ క్షణభంగురంబయిమతెంతో బల్పుఖాభాసమౌ;
బ్రతుకున్నమ్మివృథా ప్రయాసమునన్వప్ప ప్రాయసంసారభో
గతతిన్మానఁగలే నెఱింగియు ఖాభంగా సూర్యనారాయణా॥ 61

మ॥ అలరంగాజగమెల్ల వెఱ్ఱియెకదాయా వెఱ్ఱికిన్వేవిధా
లిలలో నెవ్వవిపిచ్చి వానికిముదంబెం తేవియున్మాదము
జ్వాల మైనంగడుహావిసల్పు మతిశాంతం బైనసీధ్యానము
న్లలిలో కోపకృతిఁబొనర్చు నిజమన్నా సూర్యనారాయణా॥ 62

శా. భూతాదర్శమువంటి మాయయెడ సంపూర్ణైక జీవుండుప్ర
స్ఫీతం బైనప్రవృత్తి చేఁదనుజగచ్చిత్రంబుగాఁజూచిమో
హాతిక్రాంతుఁడునైవి వృత్తి మెయిస్వీయా ద్వైతభావంబుసం
ప్రీతింగాంచునటంచు నెంచెదను దండ్రీ సూర్యనారాయణా॥ 63

శా॥ వేదాంతంబునకున్ని జానుభవముర్వింజాల దూరంబువిః
ఖేదాద్వైత మదేశయిట్టులభ వాగ్నింగుందు నేనేడయీ
ఖేదజ్ఞానము దేహమున్న వఱకుఁబీడించెదున్న న్నునిం
కేదారిన్పుళ పెట్టఁజాలెదవు తండ్రీ సూర్యనారాయణా॥ 64

శా॥ త్వద్దివ్యాంఘ్రిసరో జభక్తియడఁదప్పన్సర్వ వేదంబుల
న్మద్దల్మా ఱిగ్రసించి నంజనుఁడుతన్నుఁదా నెఱుంగఁడహో

యద్దంబందు నదకగన్నుఁగ వస్వియూ కారముంజూచు చె!
త్లై ద్దేశంబున నైన నారయుఁగఁ దంద్రీ సూర్యనారాయణా॥ 65

మ॥ కనుచుండున్ని ఖదుఃఖరూపముల జాగ్రత్స్వప్న కాలంబుల!
గ్గనలేఁ డెయ్యేదియున్ని పుత్రధన కాంతాలగ్న చిత్తుండుకా!
వివినుంగొల్చు మహాత్ముఁడీ జగములన్ని త్యఁబు వీక్షించియు!
న్మనమందందడీఁ కెవికారముల నైన న్సూర్యనారాయణా॥ 66

మ॥ పనినాసింపకయే మహాత్ముఁడు మనోవాక్కాయ కర్మంబుల!
న్నిను సేవించుచుడునో యతనికిన్ని త్యంబుఁగా మాదిళ!
త్రునికాయఁ బెదయౌను వెండియును నీరూపంబుగా లోకమె
ల్లవిరూపించుఁ బ్రమోదకారియయిలీలన్ సూర్యనారాయణా॥ 62

మ॥ జగమందెల్ల క్రియల్ని జంబుగ భవత్సంకల్పమూలంబుల
న్నుఁగడు బ్రహ్మాధిగనమ్ము భాగవతుఁ డెందున్వేదమోదంబులం
దగులంబోవక సాక్షిమాత్రుఁడయియానందించు నీభక్తిక
న్నగడింపన్భవవార్ధితారకమెదన్నా సూర్యనారాయణా॥ 63

శా॥ దీపంబెట్టిరులన్స్వరూపముగ నెంతేఁ బ్రజ్వలింపించునో
నీపై భక్తియటుల్సదాత్మమయము న్వేఁజేయుఁగా మాదులన్
హాపద్మాధిపవిత్యత్ప్రక్తికయి నీధ్యానంబు దక్కన్యమ
ర్త్యోపాయంబినుమంతయుం బనికిరాదో సూర్యనారాయణా॥ 64

మ॥ సరిగా వేదములెల్ల రువ్వియును శాస్త్రింబుల్గడుఁ బ్రోలియు
న్గురుబోధల్వివియున్ని జానుభవమున్శోధించియున్మర్త్యుఁ డె
ల్లెఱుఁగున్నీదగు నిత్యతత్త్వమహహా యెందన్గనంజాలునే
ధరనెందైనను గ్రుడ్లగూబ పరమాత్మా సూర్యనారాయణా॥ 70

శా॥ నాకుం బ్రహ్మక భేదమంచు జగమున్గల్లించుఁ బ్రాల్మాలిపే
రాకంటంబడి భిక్షమెత్తుకొను సాహంకారికిన్మోక్షమె

ట్లోకష్టంబుగవ్యాససూత్రములఁగుంటుల్వెట్టివర్ణించనీ
యాకందంచినటియ్యమబ్బునెటులబ్బోసూర్యనారాయణా॥ 71

శా॥ ఊహాపోహలుశాస్త్రశోధనములున్యుర్తుక్రతుస్నానము
ల్స్నేహమ్మంచువచించుటల్వ్యర్థలుసత్యంబుందయన్నగ్గయు
శ్స్నేహంబొప్పఁగభక్తితోభవదుదంచన్నామసంకీర్తనం
బాహాసేయకమోక్షమబ్బునెటులయ్యాసూర్యనారాయణా। 72

శా॥ ఏలావేయివిధాలయుక్తులిటులీవీలోకజాలంబుల
న్లీలంబన్నుచుఁబెంచుచుందుముచున్ క్రీడించుచున్నావటం
చోలిన్నమ్మిత్వదీయపాదభజనంబొక్కింతయున్మాననన్
బాలన్మంచిననీళ్ళముంచినసరేనాసూర్యనారాయణా॥ 73

మ॥ ఒకవేళందనలోనలేనిజగమెంతోలీలకైపన్నిమా
మకమౌడెందమవస్థలెల్లఁబడుచుంబల్మాఱువేరొక్కవే
ళకుపిశ్చింతతనుండునీవనుమతాలాగ్రపంచంబుఁద
ప్పకనీయందెతలంచియుందలఁపవప్పాసూర్యనారాయణా॥ 74

మ॥ ధరణింజీఁకటివేళదవ్వువెలుఁగుందర్శించుకందోయికి
న్మతిఁయేవస్తువులైనఁదోఁచనటువిన్ధ్యానించునవ్వానిక
ద్దిరయాలోకవికారముల్మదిరవంతేవింగనన్రావుగా
యరయంగాఁదనజీవితంబునమహాత్మాసూర్యనారాయణా॥ 75

మ॥ అమరన్భంగరునుండిదానిదగువాయస్వేరుసేయంగశ
క్యముకానట్టులవిజ్ఞగంబెడపరాదయ్యారెవిన్నుండిచ
క్రమునంగోణమురీతినారయఁగనీత్రైలోక్యమేపాడినా
శమునీయందునఁజెందుచుండుఁబరమేశాసూర్యనారాయణా॥ 76

మ॥ స్థిరతన్సాత్వికభక్తిమార్గమునవిస్పేపించఁగాలేనియా
వరుఁడెంతోజడుఁడైనశాస్త్రిచణుఁడైనన్లేదుకార్యంబహో

ధరనూహింపఁగఁ గ్రుడ్డికన్దెరచినన్నామూసికొన్నన్నరే
చరితార్థంబిసుమంతయుంగలుగదీశా సూర్యనారాయణా॥ 77

మ॥ అకటా నీపయిభక్తియే భవహరంబంచున్గడుస్రూఢిసే
యకమచ్చిత్తము దేలతావకదురూహ్యాద్వైతతత్త్వంబుఁబూ
వికతో దంబలుమా తెఱుంగుటకుయత్నించున్భళీశక్తిలే
మికిశౌర్యంబుస్వభావసిద్ధమగుఁజుమ్మీ సూర్యనారాయణా॥ 78

మ॥ జగతింగల్గుసమస్తచోద్యములఁగాంచన్బూనుఁదానెల్లవ
స్తుగుణంబుల్దెలియంగ నెంచుమతియెంతోయష్టసంసిద్ధులం
బగలుస్నాతిరిగోరుగానిమదిసర్వంఖల్విదంబ్రహ్మయ
న్నఁగడున్శాంతివహింపదేల శ్రితబంధూ సూర్యనారాయణా॥ 79

శా॥ అయ్యయ్యో భవశోకముందలఁచియెట్లాత్మస్థ్రుతిన్నిల్పుదు
న్వెయ్యేలాయిహభోగవాంఛవొడమన్వేదాంతమూఢున్గదా
యయ్యా మానవు తెల్వివ్యర్థముసుమా యామూఁగనాల్కట్లున
న్నెయ్యంబొప్పఁగనెప్డు ప్రోచెదవొ తండ్రీ సూర్యనారాయణా॥ 80

మ॥ భవదీయాంఘ్రిసరోజభక్త్యమృతముంబల్మారుబానాపించునా
కిపుడావద్దనఁబెండ్లియన్నకులిదేలా శుష్కవేదాంతత
త్త్వవిచారంబు ప్రతిక్షణంబుమదిలోఁ బ్రాపించిపీడించెడి
న్నృవియుందిప్పతివస్తువబ్బుటయుదబ్బో సూర్యనారాయణా॥ 81

శా॥ ద్వైతంబుండుటయుక్తి కాదుమఱియద్వైతంబు ప్రత్యక్షభా
వాతీతంబటు గానఁగర్మములుసేయన్మానరాదెంతయున్
ద్వైతాద్వైతసమంబు బ్రహ్మమనుచున్ ధర్మంబువిర్మోహియై
ఖ్యాతిప్పల్కినవాఁడెయుత్తముఁడనంతా సూర్యనారాయణా॥ 82

మ॥ భళి సేపనుకూలమైనయెడనాపజ్జన్మహావ్యాఘ్రము
న్గలినాలేగవలెంజెలంగుఁబ్రతికూలంబైనచోఁ ద్రాదుపెం

జిలువట్టుల్భయ పెట్టుఁగన్నుమతినీచిత్తానుసారంబుగా
విలసృష్టిస్థితినాశల్జరుగుఁదండ్రీసూర్యనారాయణా॥ 83

మ॥ త్రుటియైనన్మదినీపయిన్నిలుపలేనేకాదశీనిష్టనె
న్నటికిన్సల్పఁగ లేనుదీర్ఘములమున్గన్లేనికేపుణ్యసం
కటముల్నేఁబలేనుగావిభవశోకంబూడ్పరమ్మంచువి
న్నిటులంబిగ్గరఁబిల్చుచుండెదనుదండ్రీసూర్యనారాయణా॥ 84

శా॥ యుక్తింజెప్పఁగ లేనుగావిమతియెట్లోనీవజస్రంబున
దృక్తాధీఁడవై సమస్తజగదాధారుండవైయుంటివం
చుక్తుల్పెక్కులిఁ కేలనమ్ముకొనినేనున్నాఁడనీవాఁడనా
సక్తిన్నన్నెటుచేసినన్సరియెయిాశాసూర్యనారాయణా॥ 85

మ॥ ఖళీరానాదగుపుట్టువున్మృతియునప్రత్యక్షతన్లేవిఁక
న్గలయుజ్జాగరమున్నమానుభవమున్గన్పట్టుచున్నావస్తవం
బులకావవ్విసుషుప్త్యవస్థనుమనంబుల్లీనమౌఁగాననా
కిలలోవన్ఫ్రిమంచెవేరుస్థితియేదీసూర్యనారాయణా॥ 86

మ॥ భ్రమచేసర్వజగంబుగల్గనివిభ్రాంతింగదాయంటేఁద
త్త్వమెఱుంగంబవిపూనుకొంటసహజోన్మాదంబహీనన్నేఁబో
లమహోపండితమావికిన్గనుకనీలోకంబునందుష్టిలే
శమున్నైనంగనఁజాలకుంటేఁబరమేశాసూర్యనారాయణా 88

శా॥ జ్ఞాతంబైనపదార్థతుల్యమగునజ్ఞాతంబుదోతేరఁద
ద్జ్ఞాతప్రాప్యవికారమున్మతితదజ్ఞాతంబునందోఁచుచే
ఖ్యాతిన్భ్రాంతియనంబడున్గనుకజ్ఞేయజ్ఞానవిజ్ఞాతృత
త్త్వాతీతంబగుభూమమీవగుదువన్నాసూర్యనారాయణా॥ 88

మ॥ క్రమతన్దేహబలంబుతగ్గుచునుశాఁగాఁదొంటిమాదిక్కువిభో
గములంబొందఁగలేకపాటుపడిసత్కర్మంబులన్సేయఁబో

కమఠెబ్బైననుగాఁ యూపనిమంగాక న్మెట్టవేదాంతవా
క్యములంబండితుఁడౌనుమాదృశుఁడనంతాసూర్యనారాయణా॥ 89

మ॥ క్షితియందున్నగవారలెల్లఁ బితలై స్త్రీలెల్లరున్మాతలై
మతిలోఁదక్కిననభూతసంచయములస్మత్ప్రాణతుల్యంబులై
సతతానందమునాకొనంగమతియుష్మత్పాదసంకీర్తనం
బతినిష్ఠన్మతినేనొనర్చు టెప్పుడయ్యాసూర్యనారాయణా॥ 90

మ॥ తనువున్దెల్పియువృక్షబీజములపొంతన్స్థూలసూక్ష్మక్రమం
బుననన్యోన్యముగారణంబులవుచుంబూర్వాపరావస్థల
న్దనరున్వస్తువిభేదమందకటుగానన్నేమనిత్యుండనై
కొనుచుంటిన్ బలుజన్మముల్ భవనచక్షూసూర్యనారాయణా॥ 91

శా॥ అయ్యాయెక్కడనున్నవాఁడవనుకంపాంభోధినీకీర్తనం
బయ్యోలోకులవారుగున్లుసలుపన్యత్నించునీదాసుం
న్నెయ్యంబొప్పఁగఁద్రోవకిట్టులుక్రమన్బెట్టంగనేలాత్వర
స్గయ్యాలించిప్రమోదమిమ్మాశ్రితబంధూసూర్యనారాయణా॥ 92

మ॥ అరయంగావిపరీతభంగినిమదిష్టానిష్టములూన్పెడున్
స్థిరతందుర్వ్యసనంబులన్మిగులనన్నేమిందుఃత్కర్మము౦
దురహిన్వేసటగొల్పుచుండుమతిసంతుష్టిన్వడిన్డుబ్బన
ద్ధిరచిత్తంబనుకూలశత్రువిదెకాదేసూర్యనారాయణా॥ 93

మ॥ సులభాస్వాదనమెట్టులబ్బునికనోర్పుచీబిలంబంతయా
కిలికొండంతనునట్టులాయునరయంగానల్పమిద్ధాత్రిలో
ఏబభోగేచ్ఛఘనంబుగావునరసాభాసంబుసంసారమం
న్బలబిన్నాబుజ్జఁడెతింగిపిన్గొలుచుచుండున్సూర్యనారాయణా॥ 94

శా॥ పాముంజావదుకట్టియునిఁబఁగదశ్శాస్త్రానుసారంబుగా
సామర్థ్యంబునవస్తుశోధనయెఁసన్యంకాసమాధానము
లీప్సమఁబొందవుగానజ్ఞానమునఁదుష్టింజెందరాదెందున
న్స్వామీనీపదభక్తియోగమునఁదప్పన్సూర్యనారాయణా॥ 95

శా॥ నానేరంబులునైఁచినీమభజనానందంబజస్రంబున
న్యూనంజేసిసమస్తలోకులనుసంతోషాంబుధిన్ముంచుస
ద్గానోద్యత్కవితాప్రభావమిడినన్గాపాడుచున్నావుగా
యేనీయప్పుఁకనెట్లుతీర్పఁగలనోరీసూర్యనారాయణా॥ 96

మ॥ కరుణంగంటికిఱెప్పపోలికననుంగాపాడుచున్నావునీ
బిరుదుంజెల్లునులోకబాంధవుఁడనీవేదేవదేవుండవం
చురహిన్నిన్భజియించుచున్నగతిలోనొంపారనీకీర్తిను
స్థిరతంజాటెదఁబ్రాణమున్నవఱకున్శ్రీసూర్యనారాయణా॥ 97

శా॥ ఛాయోషాకమలాధినాయకనమస్కారంబునీకున్సదా
మేయాయంజలినీకువందనముస్వామీనీకుదండంబున
ద్ధేయానీకుజోహారపారకరుణాబ్ధీనీకుసాష్టాంగమో
హోయయ్యామఱినీకుమ్రొక్కిదిగొనీకోసూర్యనారాయణా॥ 98

శా॥ నీపైనెంతయుభక్తితోశతకమున్నేనీదయావాప్తిచే
నీపేఁతన్మగియించియిప్పుడుత్రిలోకీశత్వముంబొందిన
ట్లోపద్మప్రియమేటిసంతసముతోనున్నాఁడనాతప్పుల
న్రేపున్మాపునుపైఁచిప్రోవుమనుఁదండ్రీసూర్యనారాయణా॥ 99

మ। వినువీక్షింపవికన్నుదోయిమఱియున్నీపూజలన్సేయఁగా
లవిహస్తంబులునీదువామమునుబల్కంబోవినోర్నీకుమ్రొ
క్కవిశీర్షంబు భవచ్చరిత్రసుధవేడ్కన్గ్రోలఁగాలేవివి
విక్కవినుంగొల్వవిజన్మమెందుకురతంద్రీసూర్యనారాయణా॥ 100

మ॥ అరయంగాసకలశ్రుతిస్మృతిపురాణాద్యర్థసారంబుఁబ
ల్మఱునాశక్తికొలందిఁజూచితుదకిమ్మైరూఢిఁగైకొంటిసం
సరణాంభోధిఁదరింపఁజేయుటకుయుష్మద్భక్తిదక్కన్యమీ
నరలోకంబునలేదుపాయమనియన్నాసూర్యనారాయణా॥ 101

ఆ. నారాయణదాసుఁడు.

శ్రీ గణేశాయనమః

మృత్యుంజయ శివశతకము

కందములు

ఓనాథ దీనరక్షక
మానుగ మముఁ గావుమా యుమాప్రాణేశా
భానుశశివహ్న్యీక్షణ
జ్ఞానానందమయ మాకు జయములిడు శివా 1

పెక్కులు ప్రేలెదఁ బ్రతినలు
నొక్కటియున్నిలువ దఁద హో పౌరుషవా
క్కెక్కడ నాబ్రతుకెక్కడ
నక్క దివితలా బనాఁగ నగజేశశివా 2

తప్పక యాపదకడ్డయి
విప్పుగకరుణారసంబు వెల్లిగొలిపి వి
న్గొప్పుం దాల్చినజగముల
యప్పా మముఁ బెద్దగావు మా సాంబశివా 3

నాబ్రతుకు జాటఁ బెంచిన
నీవాహ్వా నాదుతోడు నీతోడుసుమా
భావజగర్వ విభంజన
కావుము తడవేల నన్నుఁ గాచునెశశివా 4

విక్కము నీ పీఠండవు
దిక్కుగలిగి వేఁడుకొంటి దీనుండను నా
ప్రక్కం దో దలరించుము
మ్రొక్కెద నాకోర్కె దీర్పు మోసాంబశివా॥ 5

ఏప్రొద్దు భక్తితోడుత
నా పెద్దలు నేను విన్న వమ్మితిమిగదా
రావేల శేషకంకణ
కాపాడుము నాదుతోడు గల్గి భవ శివా॥ 6

ఇప్పటికిప్పటికే యో
యప్పా నీమీఁదశతక మలరించెదనీ
గొప్పయు దక్కుం గాచిన
విప్పాపి జగంబులోన నీశ భవ శివా। 7

నీకీర్తి చాటుకొనెదము
మాకాయుర్దాయవృద్ధి మతిమతిరానీ
రాకాశశాంక మౌళీ
ప్రాకటముగఁ దోడుచెలఁగి పాలించు శివా॥ 8

నీయెఱుఁగనట్టివున్నె
మాయిక్కటలు సర్వవేత్త మన్నించికృపన్
నాయన్నఁగాచి చూపుము
నీయున్నతభక్తరక్ష విక్రమ మవిశివా 9

శంభో శంకర యని వి
న్నఁభారవములుగ నార్చు నాశ్రితులము క
ష్టాంభోధిఁ దేల్చుతంద్రీ
వింభావించితిమి యన్న నీవాడ శివా 10

యాచింపఁ దగినవాఁడవు
నీచులఁగొలిచియాడ నోరు నీవయ్యేఁగదా
నీచరితామృతము నా
వాచకిదీఱఁగవలయుఁ బరమేశ శివా 11

ముదమున నాతోఁడలరఁగఁ
బదిలముగా వేగమిమ్ముఁ బాలించుము నీ
వెద మబ్బులింగఁదవుగా
పదపడి పెక్కేండ్లమమ్ముఁ బ్రతికించు శివా 12

ఊరులు పల్లెలు నారులు
చీరలు మణిసకలమైన సిరులివి మేలా
యారూఢిగఁ జిరకాలము
నీరూపముఁజూచుకోర్కె నెగడించు శివా 13

లోకములోనా సొగసులు
నీ కరుణంగాదె యెంత నేర్పరివౌరా
శ్రీకంఠభక్త రక్షణ
కై కాలానలము మ్రింగఁ గల్గితివి శివా 14

ఈదొంగ దాసునియెడ
న్నీదయగన్పర్చు తోడు నీడ వెలుంగన్
నీదివ్యగాన మహిమన్
బోదోలుదు వ్యాధిబాధ భూతపతి శివా 15

ఆకటా యార్తుఁడఖిన్నుఁడ
నొకించుకయు నీదుకరుణ నొందిబ్రతుకుకై
వికలదశఁబల్కు చుంటిని
సకలేశ్వర మాకుహాయి సల్పుముర శివా 16

శరణమని నీదుపావన
చరణంబుల నాశ్రయించు జంటన్మమ్మున్
గరుణించు దెబ్బదేఁడులు
ధరణిన్నీకీర్తి విల్వెంచము సాంబ శివా॥ 17

మృత్యుంజయుండనని వి
న్నిత్యము శ్రుతిచాటుచుండ నిక్కముఁబేనిన్
అత్యనుకూల చిరాయువు
సత్యంబుగ నీభక్తు లుండుదురు శివా 18

శ్రుతి మతి గతి నేనెఱుఁగను
గతినీవే యనుచు నెటులొ కొల్పించెను నా
బ్రతుకును జంటించోడువి
రతముంగాపాడి మీఁది రక్తిఁగను శివా 19

జోడుగఁ దోడుగ నీవగ
వేఁడుకతో శ్రుతుల మేళ వించుచు నిన్నుం
బాడి కనిడీర్చుకొందుము
వేఁడెదమాజంటఁ బెంచు పెక్కేండ్లు శివా। 20

మృత్యుంజయత్వ విభవము
నిత్యుఁడఁవౌ నీక్కడక్క నేమందెదమా
సత్యస్వరూప శంకర
గత్యనుకూలతనుఁ జూపి కాపాడు శివా। 21

అన్నియుఁ దెలిసినజాణవు
పన్నగముల నగలుదాల్చు వైభవుఁడవు వి
త్యోన్నతి మృత్యుంజయుఁడవు
కన్నారం జూచి మమ్ముఁ గావుము శివా॥ 22

ఒక ధైర్యము మాత్రమె తా
వక సేవకులందుఁ గలదు బహువత్సరము
ఇప్పకరంబుగ నింబాడుట
కిఁక దీర్ఘాయువులఁ జేయు మీశ భవ శివా॥ 23

వాక్కులు వ్రాతలు సఫలమొ
విక్కమొ! యిప్పకమొ నీవె నిర్ణయపరచన్
జక్కనను భయమునన్నా
ప్రక్కనుఁ గాపాడు నిన్ను భావింతు శివా॥ 24

నాకోర్కెఁ దీర్చనియొక
న్నాకుండిన వెఱితెంపు నస్సునివ్వను నే
వాకుందెలువను మూఁగటు
నీకీర్తన సొంపు లొరులు నేర్పుదురె శివా॥ 25

హరహర శంభూ శంకర
దురితవిదూరా స్వభక్త దుఃఖవిదారా
కరుణాకర మృత్యుంజయ
పరిపాలన సేయుమన్న ప్రాణహిత శివా॥ 26

లోకులకుఁ దెలుపనోడిన
నాకుండిన పాపచింత నవ్వేదహాయా
లీకలము నొరులు గనరే
రాకులపాటేలకావు మన్నభవ శివా॥ 27

నీవెఱుఁగుదైన మూఢుఁడ
నేవెరువునఁ దెలుపుకొందు నీకుఁడవగుటన్
గావుముతోడలరన్నే
జీవించినవఱకుఁ జంటఁ జేపట్టు శివా॥ 28

కొన్నాళ్ళు దేహ మావల
విన్నాఁతియు భోగవాంఛ నేమబ్రతికిహా
యిన్నింటబాదెడుఁ జంటకుఁ
బన్నుగ దీర్ఘాయువిచ్చి పాలించు శివా 29

నాకోర్కె నీదురక్షణ
యేకమనుచు నెఱుకచెప్పి యెల్లజగములున్
నాకవిత శరణుజొరఁగా
మాకష్టము దున్మి చిరము మన్నించు శివా 30

ఆశ్రితులను నీ కీర్తన
కేశమప్రాణంబులనక యెల్ల దెసలు రా
గాశ్రితములు గాఁగవగా
మిశ్రిలయలఁ బాదఁజిరము మెలఁగించు శివా 31

నీ కీర్తన సేయునెడన్
లోకుల కాశ్చర్య మొదవ శ్లోకములంగీ
తాకృతులు పాడు జంటన్
శ్రీకంఠాభక్తరక్ష చేపట్టు శివా। 32

కన్నీరందవి శోకము
నన్నిట్టులముంచనీకు నాగవిభూషా
కన్నారఁ గావుమన్నం
బన్నుగ నెనరుంచుమన్న పాలించు శివా। 33

ఇదియొక వెఱ్ఱిగ వ్రాసెద
మదికిన్ ధృతికొంతకొంత మఱుపుభయముతో
నిదురయనక నిటలాక్ష
సదయుఁడవై కావుమన్న సర్వేశ శివా। 34

నాదీక్ష నేటిరాతిరి
నీదయచేఁ గష్టమెడసి నేముసుఖమునన్
పై దోడు జంటఁబెక్కెం
డ్లాదుకొన న్నపథ మిదిగొ యేలించు శివా॥ 35

నీ ప్రాపు చని యెఱింగిన
నేపామరుఁడై నఁగావి యె ట్టిల మఱచున్
గాపాడఁగ నిర్బంధనఁ
జేపట్టి నినుం జిరాకు సేయకయె శివా॥ 36

రక్షించుము రక్షించుము
రక్షించుము నీధుదాసు అవ్వనిడకు ఫా
లాక్ష లోకాధ్యక్ష
అక్షీణకటాక్ష ప్రోవు మన్నభవ శివా॥ 37

నీకన్న న్యాయకర్తలు
నాకన్నను దుష్టమతియు నహీయని చాటన్
నీకీర్తిం జిరకాలముఁ
బ్రాఁకింపఁగఁ గోరితన్న పాలించు శివా 38

కలమా కన్నీరోడ్చకు
మనభక్తపరాయణుండు మనవిభుఁడభవుం
డిల నీకష్ట మెఱిఁగి కో
ర్కెలదేవుం డిడును జెల్లరే వెఱ్ఱి శివా॥ 39

నాలోపల నావెలుపల
నీలావణ్యంబులేక నీభక్తి యెటుల్
జాలింగొని మృత్యుంజయ
పాలించఁగదన్న ప్రాణ బంధుఁడవుశివా 40

బ్రతుకులు నతుకులు బితుకులు
చతురతనింగూర్చిపాడఁ జాలినమాకున్
బ్రతిలేకయె చిరకాలము
బ్రతికించుమయన్న ప్రాణ బంధుఁడవు శివా॥ 41

ఇదినిజమౌ మాయాయా
పదలో నీస్మరణగల్గి పఱపఱవ్రాయన్
ఐదపడి నీపాటలతో
ముదమునఁ బెక్కేఁడులుండుము మోయన్న శివా॥ 42

ముజ్జగముల గల సంపద
గజ్జవలెందలఁచి నీచకామసుఖములన్
బొజ్జ లటర నిన్ బాడెద
మజ్జరె మాయన్న గాఁవు మాయన్న శివా। 43

ఆహా ధైర్యముతోడగు
నోహో నీదయయువచ్చు నోజగదీశా
సాహసమున విటులుంటిన
యోహర కాపాడుమన్న యోసాంబ శివా। 44

తెలివెంగుత్సిత భోగము
లిలలో నీపాతభజన మెంతో పెక్కేఁ
డులు జంటఁబాయకుండెద
నలరించుము నన్నుఁదీయ నన్నలవ శివా॥ 45

శారదశీతాశపహా
సారసచంద్రానలాక్ష చారుజటాజూ
టారోధితదివ్యధునీ
పూరయశస్సాంద్ర ప్రోవు మోసాంబ శివా॥ 46

సాక్షాత్కరించితన్నా
రక్షించితివన్న మంచి రసికుఁడవన్నా
యాక్షణము తెలియనీ నా
పక్షము నీవుంటివంచు భక్తులకు శివా॥ 47

స్ఫాటిక నిర్మలినాకృతి
మేటిదయన్దాసుఁ బ్రోచు మిన్నదనంబున్
నేటికిమాకష్టములను
మీటిన నినుఁగంటినన్న మేలిడిన శివా॥ 48

రాదు నిరూపింపఁగ నే
మో తెలుపును చక్కదనము లొల్కెడు నీసం
పాదితసుందర రూపము
సాధుల రక్షించుమన్న సర్వేశ శివా॥ 49

ముమ్మాటికి నీపదముల
నమ్మితి నమ్మితి విఁకెట్లు నంగాచెదవో
సుమ్మా నీభక్తులమన
విమ్మానీ కీర్తిచాట వి మ్మోర శివా॥ 50

శతకోటి మదనరూపా
శ్రితజనహృద్దీప ప్రకట శేషకలాపా
అతివేగము నీ భక్తులఁ
జతురతగాఁబ్రోవుమన్న సాంబభవ శివా॥ 51

సమయమిది మమ్ముఁబ్రోవన్
గ్రమముగ నీ సంశ్రితానురాగముతోడన్
శ్రమవాపి వేగఁదంబ్రీ
విమలాకారంబుఁజూపి వేంచేయు శివా॥ 52

ఇప్పుడు నాదగు కోరిక
చెప్పున మమ్ముద్ధరించి చూడుము దయతో
నప్పా సంశ్రిత బంధుఁడ
విప్పగు నెనరుంచి వేగ వేంచేయు శివా॥ 53

నా యీ బిప్పవు వ్రాఁతలు
నీ యట్టి మహాత్మ్యమనసునేఁ గరఁగింపన్
డాయు నెటు లక్కటా వేం
చేయుము నా యన్నఁ బ్రోవు శ్రీకంఠ శివా। 54

వలపుందలపున్నీపయి
నిలిపితి సందియములేదు నిక్కంబుగ మం
దులమారివేల్పు పౌడువు
కలనైనం బరుఁ నమ్మఁగాఁబోను శివా॥ 55

భయములకు నెల్లనెక్కుఁడు
భయమౌ మరణంబు దానిఁ బాపఁగలనునీ
దయ మా యెడఁ గలదేని స
మయమిది వేఁగావుమన్న మదనారి శివా! 56

నీ దిక్కు దప్పదానుని
కేదిక్కుంగానరాద దెంత వెదకినన్
వాదేల బ్రోవుమన్న మ
హోదార చరిత్రవేగ నోసాంబ శివా॥ 57

మృత్యుంజయ మృత్యుంజయ
మృత్యుంజయ యనుచు నిన్ను నెప్పుడు గొల్వన్
మృత్యువు చేరఁగ వెఱచును
సత్యము గాపాడుమన్న సాంబభవ శివా। 58

నీకునసాధ్యం బెయ్యది
లోకములో లేవటంచు రూఢిగఁ దోఁచెన్
శ్రీకంఠ కావుమన్నద
యాకర వేవేగఁ బ్రోవు మా సాంబ శివా॥ 58

నీ భక్తికన్న నెక్కువ
యీ భువిలో సుఖములే దహీనకలాపా
నీ భవ్యదర్శనంబిడి
మాభయములఁ గొట్టి చిరము మన్నించు శివా॥ 60

అద్దిర ముజ్జగములకున్
ముద్దువలపు మగఁడ వీవు పురహర యనుచున్
దద్దయుఁ బాడెదుఁ జంటన్
సద్దయఁ జిరకాలముంచు సర్వేశ శివా॥ 61

ఇహ సుఖము దూలవంటిది
మహాత్మ నీభజనకన్న మఱియానందం
బహహా యెందుందోఁచదు
దహన రవిశశీక్ష మమ్ము దయఁజూఁడు శివా॥ 62

ఎంతో నాసపడితి నా
వంతయు ధృతిచెడకయుంటి నాలస్యంబున్
సుంతయుఁజేయక దాసుని
పంతంబీడేర్చుమన్న బ్రతికించు శివా॥ 63

నగమిచ్చినావు తక్కిన
సగ మాయుర్దాయమిచ్చి జగమందున నీ
యగణితకీర్తి నలరఁగ
మొగమోటంబుంచి బ్రోవు మోయన్న శివా॥ 64

భోగములఁ గోరనొల్లము
భోగీశ్వర భూష బ్రతుకుఁ బొడిగించినచో
నీ గానము సంతుష్టిగ
బాగుగఁ బ్రకటింపనాస పడితిమిర శివా॥ 65

నాతరమ విన్నెఱుంగన్
జేతోభవగర్వభంగ శ్రీముఖలింగా
యేతీరునఁ గాపాడెదొ
నాతోడలరించు ప్రాణ నాధభవ శివా॥ 66

హాలాహాలభక్షణ మా
పాలన్నీ బాధికతను బాపుము త్వరగా
జాలింగొని కాపాడుము
బాలేందువతంస యన్న ప్రబాలించు శివా॥ 67

నేబ్రతికిన సార్ధకమే
మీబుజములు కాళ్ళు కనులు మెద లేనట్లౌ
నాబ్రతుకు జంటనలరం
గాఁ బ్రోచిన నిమ్నుఁబాడి కడఁగందు శివా॥ 68

జతజంట వేఱుపాయక
బ్రతుకున నాతోడునీడ బలపడమమ్మన్
జతురత నీభజనంగన
శ్రుతిగాఁ గాపాడుమన్న శూలధర శివా॥ 69

బతిమాలుకొందుఁ దంద్రీ
క్షితిలో నీపేరు మిగులఁ జెప్పెదనన్నా
జతఁబెంచి పెద్దకాలము
శితికంఠా వేగ మమ్ముఁ జేపట్టు శివా॥ 70

హరహర యెట్టికవితయో
మఱిమఱి నాలోవికోర్కి మనవియొనర్పన్
గణకణకలమున నేడ్చెదుఁ
బఱపఱ నాపదలఁ గోసి బ్రతికించు శివా॥ 71

అన్నియుఁ జిత్తులు బిత్తులు
కన్నులఁ బడుచుండెఁ దప్పు గావుము నాకున్
నిన్నుం బతిమాలుట పవి
పన్నగకేయూర మమ్ముఁ బాలించు శివా॥ 72

ఏదిర నీ కుండినయా
యౌదార్యము శాంభవీమనోంబుజమిత్రా
కాదన నేలర తండ్రీ
మోదముతో మమ్ముఁ బ్రోవుమో సాంబశివా 73

అన్నా యుమామనోహర
కన్నార న్మమ్ముఁ గావు కాయజవైరీ
నిన్నుంబతిమాలెద నా
యన్న ముదముతోడఁ బ్రోవుమా సాంబశివా 74

పరిపరివిధముల నెమ్మది
పరువెత్తుఁడు నిన్ను వేఁడ వ్రాయునెడన్నా
తరమ విను విల్వఁబుట్టన్
వరమిమ్మన్న మఱిహాయిఁ బ్రతికించుశివా 75

తాఁగోతి మఱియు మత్తిలె
నాఁగ న్ననుబోఁటి వెఱ్ఱి నవ్వగనేలా
వేగంజంట నలర్చుము
నాగేంద్రవిభూషకావు నన్నభవశివా 76

హరహర మృత్యుంజయ యో
పరిపూర్ణానందముక్తి వైభవకందా
నిరసించక కవఁబెంచుము
సరిసరి నీవిషముమత్తు చాలునిఁకశివా 77

అలికిఁ గోఁకలుగొంటయె
యాఁకి నుపకారమంట యోహో చాలున్
దారార్థ తనూభోగము
రారా నాయన్నఁ బ్రోవరా సాంబశివా 78

దేవతల కెల్ల నీవే
దేవుఁడవో కాలకా స్త త్రిజగత్ప్రభువా
నీవంటి వాని నమ్మిన
నేవెఱపిఁక నన్నుఁ బ్రోవవే సాంబశివా 79

ధైర్యము దక్కితి మ్రుక్కితి
శౌర్యంబెడఁబాసె నీదు సేవకుఁదప్పన్
భావింపనన్య మెయ్యది
చేవలు చిగురించుమన్న శ్రీకంఠశివా 80

కావని కాకులపోలిక
నీబత్తుల చేవదొఱఁగి విన్నొఱఁబెట్టన్
భావించుమన్న కవతో
నాబ్రతికుం బెంచుమన్న నగజేశశివా 81

నీవొకఁడు నేనొకఁడు నై
భావనలో వ్రాఁతలోనఁ బాటలలోనన్
సేవల మైత్రింబొందఁగఁ
బ్రోవుము నాయన్న మంచి ప్రోదపుర శివా 82

ఎంగిలి మాటల నేవి
న్నుం గొనియాడుటకు వ్రాయ నో ర్వెగలింపన్
వెంగలిని సిగ్గుబొందన
నంగజమద భేది కావు మన్న భవ శివా 83

ఈనగల నీ చమత్కృతు
లేనమ్మను విన్నునమ్మ యేమంటకానీ
రావిమ్మనీకృపా మతి
తోనాయన్ననునుంగావు దొడ్డయ్య శివా 84

అమ్మగిరి రాజసుతగీ
తమ్ములు నామనవి వినిము దమ్మనంజిరకా
లమ్మనిచి మమ్ముంబెంచంగ
నెమ్మది గరంగించుంగాత నీ కోరి శివా 85

దీనునిపైం గనికారము
మానివి రాచూలి సర్వ మంగళపూ పన్
దాంనాడు తల్లియగుటన్
గానమ్మనం జాటిచెప్పం గా నీకు శివా 86

జాలిగొను తల్లిపార్వతి
యాలించుము జగముగన్న యమ్మాస్థాణున్
మేలుకొలిపి మాజంటన్
బాలింపంబంపుమనెద బాడెదను శివా 87

మానమ్మ వేల్పుప్రోడా
మానుగమాకవనుగావు మాచెలికాండా
జ్ఞానానంద మయాదే
వా నాయన్న నునుంగావు పరమేశ శివా 88

పంచాస్త్ర గర్వభంజన
చంచద్దేహార్థరమ్య సత్యాకారా
పెంచుము పెంచుముకవంబా
లించుము రాయన్న దివ్య లింగభవ శివా 89

గడునదనము గాదిది నీ
యడుగులఁబడి వేఁడుకొన్న యాశ్రితులముమా
యిడుమ లెడపి కవఁ బ్రోవుము
పడివడి మా యన్నఁబ్రోచి బ్రతికించు శివా 90

నా ధైర్యమన్న హోయిగ
నీదయతోఁ బెక్కులేండ్లు నిల్చెదమంచున్
ఓ దేవ దేవ మాతో
డై దీర్ఘాయువుగనన్న యలరించు శివా 91

నిర్భయమని తోచెను నీ
యర్భకునకు జంటపోయి యో బ్రతుకంచున్
దుర్భర భాధలు తెగవా
నిర్భవము భావమందు వెలసితివి శివా 92

అన్యములఁ దలఁపమేమ
న్యోన్యముగా జంటఁ బ్రోచి తౌశంకవడన్
మాన్యతను బెద్దకాలము
ధన్యులుగా నుందుమన్న దయజూడు శివా 93

ఇదినిరుదు నీకుభక్తుల
సదయతరక్షించినావు శంకరుఁడవుగా
పదునాల్గు భువనములలోఁ
బదపడి చాటుదునీఁకన్న బ్రతికించు శివా 94

ఎంతటి చలచిత్తుఁడనో
పంతముతో నొక్కమొగినిఁ బద్యశతంబున్
గంతునరచించ కుంటిన్
ఫంతఁదొఱఁగఁ బ్రోవుమన్న పశుపాల శివా 95

సత్యము నీదగురక్షణ
సత్యము నీభక్తులెల్ల సౌఖ్యముగొంటల్
సత్యం బీశతకం బవి
సత్యతనాయన్నఁబ్రోవు సర్వేశ శివా 96

నీభక్తి గర్వవశతన్
నాభాగ్యము పండెఁ బెంచు నాయన్నమహా
ప్రాభవమొప్పగఁ దిరిగెద
నీభువిఁ బెక్కేండ్లు కీర్తి విల్పుమురశివా 97

తంబుర మద్దెల తాళము
లిమ్ముగఁ గవగూర్చి శ్రుతుల నేముదశదిశల్
ఘుమ్మనఁ బాడగ వాయువు
లిమ్మా చిరకాలమన్న యేపలర శివా 98

వి వనుజుమ్మీ నీదగు
నడుగులపై భక్తి సమయ మబ్బినచో నా
కడ నీవు డకతీజదు
కడువడి మాయన్నఁబ్రోవఁగా రమ్ము శివా 99

శివశివ శివమృత్యుంజయ
భవభవ భవపాపదూర భక్తాధారా
కవగా మముఁ గాపాడుము
భువిలోఁ బెక్కేండ్లు మమ్ముఁ బోషించు శివా 100

శ్రీమృత్యుంజయ శివశతకము

సంపూర్ణము.

శ్రీరస్తు

శా॥ శ్రీదామాంచిత పీనవక్ష సిత రాజీవాక్ష నిశ్శ్రేయసా
ధారా పాపవిదూర వేదమయ దైత్యధ్వాంత సూర్యోదయా।
కారుణ్యామృత పూర చక్రధర భక్తప్రాణసంరక్షణా।
పారావారగభీర భూతకర దేవా సత్యనారాయణా.

ముకుందశతకము

కందములర్పించెద మా
కందరసానూన మధుర కవితాసుధ్ధ్వనీ
కందముగా నారాయణ
కందళితానందమూల కంద ముకుందా. 1

సందియ మేలా సౌఖ్యము
లందించుము సంకటముల నడఁగించుమువే
గం దయతో నారాయణ
కందళితానందమూల కంద ముకుందా॥ 2

ముందె రుచిమరగినాఁడను
బొందుగ నీభక్తి యిష్టములిశఁగ నింకే
సందియమో నారాయణ
కందళితానందమూల కంద ముకుందా॥ 3

డెందముఁగుందగ నీకు ప
సందుగ సంతోషపరచి నన్నుణి వినుమా
మందరధర నారాయణ
కందళితానందమూల కంద ముకుంధా॥ 4

కందింపకు నా చిత్తం
బిందిరపై వలపుదలంచి యిష్టాశ సుఖం
బందింపుము నారాయణ
కందళితానందమూల కంద ముకుందా! 5

మం దఖిలరోగములకున్
విందుమదికి నీదు భక్తి విద్దెలకెల్లన్
నందగునో నారాయణ
కందళితానందమూల కంద ముకుందా॥ 6

ఇందందెందైన సుఖం
బందఁగ నీభక్తియే యుపాయంబగుని
ష్పందేహము నారాయణ
కందళితానందమూల కంద ముకుందా॥ 7

బందంబులు పాపంబుల
కందంబులు నీనులకన యము నీదుకథా
బృందము లో నారాయణ
కందళితానందమూల కంద ముకుందా॥ 8

ముందెఱుఁగని మందుఁడ నా
చందముఁదలపోసి కష్ట సమయములంగే
లందిమ్మా నారాయణ
కందళితానందమూల కంద ముకుందా! 9

పందెము వేసెద భక్తుల
కుందప్ప మఱెట్టి యోగ్యుల కున్నిందెలియం
గందరమా నారాయణ
కందళితానందమూల కంద ముకుందా॥ 10

కుందింపకు నన్ శ్రితహరి
చందన నీ నవ్వులాట చాలించుము ప్రో
వందగురా నారాయణ
కందళితానందమూల కంద ముకుందా॥ 11

ఎందుకురా యాలస్యము
పెందలఁగరుణించి నీదు ప్రియదాసులఁ గా
వందగురా నారాయణ
కందళితానందమూల కంద ముకుందా॥ 12

అందితివి చేతి కింకే
వెందేగెదవోరి కోర్కెలి డక విడువ నిన్
దొందరపడు నారాయణ
కందళితానందమూల కంద ముకుందా॥ 13

ఆందము లకుప్ప నన్నుఁబ
సందుగ దయఁగనక పొద్దు జరుపుట గొప్పొ
యెందప్పొ నారాయణ
కందళితానందమూల కంద ముకుందా॥ 14

పొందుము మొగమోటము మా
యందిపుడు సదా భవత్ప దాశ్రితులము గో
విందుండా నారాయణ
కందళితానందమూల కంద ముకుందా॥ 15

ఆందముగఁ గాచితివి ని
న్నందేహంబయ్యె నిపుడు చల్లని తండ్రీ
వందనమిదె నారాయణ
కందళితానందమూల కంద ముకుందా॥ 16

అందఱికి నీవు శ్రితజన
మందారుఁడవైన మంచి మర్మము మహిలో
విందౌనరుతు నారాయణ
కందళితానందమూల కంద ముకుందా॥ 17

డెందంబింతకు పోయిన్
బొందెను నీకరుణ విన్నుఁ బోలు ప్రభువెటన్
గందుమురా నారాయణ
కందళితానందమూల కంద ముకుందా। 18

పొందుగ మమ్మిటు ప్రోచిన
యందుకు నీ ఋణముదీర్ప నలవియె మా కో
నందకధర నారాయణ
కందళితానందమూల కంద ముకుందా॥ 19

సుందర పదారవిందా
వందితముచికుంద ముదిత నందా భృతగో
బృందా యో నారాయణ
కందళితానందమూల కంద ముకుందా॥ 20

కొందలపాటింకను మా
కెందుకు సల్పెదవు త్రిజగ దీశ్వర తండ్రీ
కుందింపకు నారాయణ
కందళితానందమూల కంద ముకుందా। 21

సందియము మళ్లి డెందము
పొందుచుడిందుపడి మిగులఁ బొగలెదు విన్నే
మందుసురా నారాయణ
కందళితానందమూల కంద ముకుందా॥ 22

డెందమున హాయి గాఁదిర
మొందక దోబూచి చూపు చుంటివి నీకే
సందియమో నారాయణ
కందళితానందమూల కంద ముకుందా॥ 23

ఇందలి కష్టము దు్రంచి మ
మందయఁ బెక్కేఁడులుంచి పోషించుము మా
ముందుండుము నారాయణ
కందళితానందమూల కంద ముకుందా॥ 24

ముందు కరిరాజు నేలిన
దందఱు నమ్మకొనునట్టు లలరించుము మ
మ్మందయతో నారాయణ
కందళితానందమూల కంద ముకుందా॥ 52

ఇందాఁక నుంటి వెదలో
నెందేగితి వింతలోన నీశ్వర విన్న
ట్టందరమా నారాయణ
కందళితానందమూల కంద ముకుందా॥ 26

ఇందందు వెదకి డస్సితి
ముందలనున్నట్లె నీవు మొఱగి చనితివీ
వెందుంటివి నారాయణ
కందళితానందమూల కంద ముకుందా॥ 27

మందరధర రారా శ్రిత
మందారా రార పాప మర్దన రా గో
విందా రా నారాయణ
కందళితానందమూల కంద ముకుందా॥ 28

ఎందేగి నావు తండ్రి
ముందలఁ నగపడవ నాదు మొఱవినవా నీ
కుందగునా నారాయణ
కందళితానందమూల కంద ముకుందా॥ 29

సందులు గొందులుఁ దూఱుట
పందతనము నిన్ను బయలు పర్తు నిదిగో మీ
సందువ్వితి నారాయణ
కందళితానందమూల కంద ముకుందా॥ 30

పొందుగ నీవుండవి తా
వెందున్నది నీవుకాపి దేదీనాపి
ల్పందవురా నారాయణ
కందళితానందమూల కంద ముకుందా॥ 31

కందర్ప కోటిరూపా
సుందరకౌస్తుభకలాప సూరిజన మన
స్పందీపా నారాయణ
కందళితానందమూల కంద ముకుందా॥ 32

డెందమలరె నీవో య
న్నందుకు నాకభయమిచ్చి తద్దీచెవికి
వ్విందయ్యెర నారాయణ
కందళితానందమూల కంద ముకుందా॥ 33

డెందము గుత్తిడఁజాల ద
డెందుండి పలుకుచునుంటి వీశ్వర చెపుమా
పొందుగనో నారాయణ
కందళితానందమూల కంద ముకుందా॥ 34

విందుగ నీశంఖధ్వని
పొందుగ జేరువనెవింటి మోదముతో నా
మందగపడు నారాయణ
కందళితానందమూల కంద ముకుందా॥ 35

డెందంబుప్పొంగెను నా
పొంది పులకరించెఁ గనుల మోదాశ్రువులిం
పొందెనురా నారాయణ
కందళితానందమూల కంద ముకుందా॥ 36

సుందరనభోవినీలా
యిందగపడినావ సుజన హృదయవిలోలా
వందనమిదె నారాయణ
కందళితానందమూల కంద ముకుందా॥ 37

యెందెట్టివారలైన
విందెలిసి నుతింపఁగలర నిర్గుణుఁడా నా
కుందరమా నారాయణ
కందళితానందమూల కంద ముకుందా॥ 38

సుందర పదారవింద
స్యందామృత పానమత్త సజ్జనచిత్తేం
దిందిరగణ నారాయణ
కందళితానందమూల కంద ముకుందా॥ 39

మందీకృత భవతాపా
బందీకృత సర్వపాప భక్తామల హృ
త్పందీపా నారాయణ
కందళితానందమూల కంద ముకుందా॥ 40

కందర్పకోటి సుందర
కుందస్మిత శార్ఙ్గచాప కోర్కెలలర నా
ముందుంటివ నారాయణ
కందళితానందమూల కంద ముకుందా॥ 41

డెందము నీపదపద్మము
రందమ్ముంగ్రోలి సుఖప రంపరలెప్డున్
బొందునురా నారాయణ
కందళితానందమూల కంద ముకుందా॥ 42

నందిత సమస్త సంశ్రిత
బృందా నీభక్తిలేవి యిహభోగము పో
ల్లిందునురా నారాయణ
కందళితానందమూల కంద ముకుందా। 43

పొందుగ నాకువలయు దా
నిందెలియుదు నీవెకావి నేనెఱుంగను సూ
ర్యేందునయన నారాయణ
కందళితానందమూల కంద ముకుందా॥ 44

డెందమెఱుంగని కొఱంతగల
దందుకు గుందెదను దెల్పు మదియేదో గో
వింద్దుండా నారాయణ
కందళితానందమూల కంద ముకుందా॥ 45

ఇందలి లౌకికదంభము
లందున నా మనసునిల్పు కనవరతము విన్
జెందించుము నారాయణ
కంధళితానందమూల కంద ముకుందా॥ 46

ఎందేనియు నజ్ఞానము
నందొర్లెదు మూఢమతు లనాక మముం గా
వందగురా నారాయణ
కందళితానందమూలకంద ముకుందా॥ 47

సందడితో వ్రాయుచుఁగల
ముం దిగువనుబెట్టి వెదుకఁ బోవ దొరక న
న్లెందేగితొ నారాయణ
కందళితానందమూలకంద ముకుందా॥ 48

ముందుండి నీవెమాయన్
జెందిన లోకంబుమాట చెప్పవలెనె యే
మందుసురా నారాయణ
కందళితానందమూలకంద ముకుందా॥ 49

అందముగ నింతవఱకున్
ముందుండియు మాఱుపల్కఁ బోవక మాయన్
బొందెదవా నారాయణ
కందళితానందమూలకంద ముకుందా। 50

అందమ్ముగ నిన్ను నెదం
బందెఱు పడవైవకున్న మార్పేరన్ ఓ
ల్వందగునను నారాయణ
కందళితానందమూలకంద ముకుందా॥ 51

డెందపు కోర్కెఱుఁగక పసి
కం దేఁడువఁ గాచు తల్లి కరణి ననుం గా
వందగురా నారాయణ
కందళితానందమూలకంద ముకుందా॥ 52

డెందమునకు తర్క తత్త్వము
బొందింపక విన్న విశ్వసించు మతము నా
కందించుము నారాయణ
కందళితానందమూలకంద ముకుందా॥ 53

ముందుంటి వింతవఱకి
ప్డెందేగితొ శాక్య తుండ విట్లస్థిరతన్
బొందెదవా నారాయణ
కందళితానందమూలకంద ముకుందా॥ 54

డెందమున భేదమేలా
క్రిందే మీఁదన్న యటుసరిగనీవే నే
నందునురా నారాయణ
కందళితానందమూలకంద ముకుందా॥ 55

డెందమున జగద్భ్రమ లయ
మందినపుడు మిగిలినట్టి యవ్యక్తమె నీ
వందునురా నారాయణ
కందళితానందమూలకంద ముకుందా॥ 56

ఎందుంజగద్భ్రమము నేఁ
జెందెద నేననఁగ నేమొచెప్పుము మఱినీ
చందంబో నారాయణ
కందళితానందమూలకంద ముకుందా॥ 57

సందియమూడ్చి జగద్భ్రమఁ
జెందింపక నీదుభక్తి స్థిరముగ ననుఁ గా
వందగురా నారాయణ
కందళితానందమూలకంద ముకుందా॥ 58

అందించు న్వేదాంతము
విందు గాంగ నీకునా కభేదమనుచు విం
కెందుకువెత! నారాయణ
కందళితానందమూలకంద ముకుందా॥ 59

అందముగ నీవునేనొక
చందమయిన నీదు సత్య సంకల్పమునా
యందేదీ నారాయణ
కందళితానందమూలకంద ముకుందా॥ 60

ఇందేమిలేదు రుచి గో
విందా! నాకేల మెట్ట వేదాంతము నా
ముందగపడు నారాయణ
కందళితానందమూలకంద ముకుందా॥ 61

ఇందందన్నిటి కర్తవు
పొందుగ నీవలననెల్ల బోందుములగు ని
స్పందేహము నారాయణ
కందళితానందమూలకంద ముకుందా॥ 62

ఎందెందు వెదకినన్నీ
వుందు వెదియు గాక యింతయు న్నీమాయా
స్పందనమో నారాయణ
కందళితానందమూలకంద ముకుందా॥ 63

ఇందెల్ల ప్రాణులకు గతి
సందర్భముం జూపి దావి జాడన్ ఫలముల్
పొందింతువు నారాయణ
కందళితానందమూలకంద ముకుందా॥ 64

సందియములేదు విన్నుఁ బ
సందుగ భజియించు భక్త జనము లమృతమున్
బొందెదరో నారాయణ
కందళితానందమూలకంద ముకుందా॥ 65

డెందమున విన్ను నమ్మవి
పందలకున్గుర్తు చూపు స్వాతంత్ర్యము నా
కందింపుము నారాయణఁ
కందళితానందమూలకంద ముకుందా॥ 66

ఆఁదియు నందవియటు న
న్నెందుకు మోసంబుజేసె దీశ్వర సరిగా
ముందగపడు నారాయణఁ
కందళితానందమూలకంద ముకుందా। 67

పొందుగ నీభక్తుఁడెజగ
మందున సర్వస్వతంత్రుఁడవి దృష్టాంతం
బుందెలుపుము నారాయణ
కందళితానందమూలకంద ముకుందా। 68

ముందు నను బ్రోవకున్నన్
బెందుల నీపరువు బయటఁ బెట్టెద నాతో
గందుమా నారాయణ
కందళితానందమూలకంద ముకుందా। 69

ఎందుకు మముఁ గల్పించెద
వెందుకు మూఢత్వమిచ్చి యేఁచెదవీవె
ట్టిందుకురా నారాయణ
కందళితానందమూలకంద ముకుందా॥ 70

కుందవు పొంగవు సుంతయు
నిందకయిన స్తుతికినైన నెఱమొందివి యే
మందునురా నారాయణ
కందళితానందమూలకంద ముకుందా॥ 71

ఎందైనఁగూ్రరబుద్ధిని
ముందుగనీ పెంచు జీవముల నీవే చం
పందగునా నారాయణ
కందళితానందమూలకంద ముకుందా॥ 72

నం దెలియ కిట్లు నామది
కందించెద వెద్దపుండు కాకికి నొగులా
యెందైనన్ నారాయణ
కందళితానందమూలకంద ముకుందా॥ 73

ఎందు కసమానకశలు
మందుఁడనాకేల పెంకె మాటలు నామీ
దం దయగొను నారాయణ
కందళితానందమూలకంద ముకుందా॥ 74

కొందలమందెడు దాసుని
ముందల గనుపించి యభయమున్ గృపతోఁబె
ట్టందగురా నారాయణ
కందళితానందమూలకంద ముకుందా॥ 75

మందులమారివి నీ దెస
డెందమిటుల భ్రమము జెందె డివ్విధువక పో్ర
వందగురా నారాయణ
కందళితానందమూలకంద ముకుందా॥ 76

ఎందేనెట్టులఁగానీ
పొందుగ నీభక్తి విడువఁ బోవను నీతో
డందునురా నారాయణ
కందళితానందమూలకంద ముకుందా॥ 77

మందెట్టులనో పసితన
మందే నీభక్తి పొడమె బాగుగనది వి
ల్బందగురా నారాయణ
కందళితానందమూలకంద ముకుందా॥ 78

ఇందలి పాపప్రవృత్తుల
నం దొల్గించక విరాన నమ్మకమిది బో
వందగురా నారాయణ
కందళితానందమూలకంద ముకుందా॥ 79

విందెలియరాదు మఱినా
డెందము నీయుక్కి నమ్మెదిన్ దానిది ని
ష్పందేహము నారాయణ
కందళితానందమూలకంద ముకుందా॥ 80

ఎందుంటి వెట్టులుంటివి
సందేహము మాన్పినాదు సరసకురా స
ద్బృందావన నారాయణ
కందళితానందమూలకంద ముకుందా॥ 81

డెందము సుంతయుఁగరఁగద
దెందుకురా యిట్టు లేదిపించుట తగునా
ముం దగపడు నారాయణ
కందళితానందమూలకంప ముకుందా॥ 28

బందె లిడెద నిను నెదవిదె
వందెము నీకంటె మొండి వాఁడనురా గో
విందుండా నారాయణ
కందళితానందమూలకంద ముకుందా॥ 83

పొందుగ జలముల డాఁగినఁ
బందివయిన నెట్టివికృతి బరఁగిన నినులోఁ
గొందునురా నారాయణ
కందళితానందమూలకంద ముకుందా॥ 84

ఎందేగఁగలవు నామది
కందక నీమాయలెల్ల యీఆడిగానిన్
జెందెదరా నారాయణ
కందళితానందమూలకంద ముకుందా॥ 85

ఇందాఁక సహించితి నిక
ముందోర్వన్నిన్ను దండమున సాధింతున్
దుందుడుకా నారాయణ
కందళితానందమూలకంద ముకుందా॥ 86

డెందమునొచ్చి యిటంటిన్
బొందుగ నాతప్పు సైచి ప్రోవుము తండ్రీ
తొందరపడు నారాయణ
కందళితానందమూలకంద ముకుందా॥ 87

ఎందుకు సిగ్గున్బొందన్
బంద న్నిను గుడ్డు పిల్ల భ్రమయించినటుల్
నిందించితి నారాయణ
కందళితానందమూలకంద ముకుందా॥ 88

ఎందుకు డెందము మఱిమఱి
విందర్శించియును బోల్చ నేఱక మఱపున్
జెందుసురా నారాయణ
కందళితానందమూలకంద ముకుందా॥ 89

ముందెఱుఁగ విన్నునెదఁ గ
న్నందున నిహమెల్ల కల్ల యని బూటకమం
చుం దెలిసెను నారాయణ
కందళితానందమూలకంద ముకుందా॥ 90

ఎందైన నీకటాక్షం
బందక నాయంతవిన్ను నరయఁదరమ గో
విందుండా నారాయణ
కందళితానందమూలకంద ముకుందా॥ 91

పెందలకడఁ బ్రిజ్ఞానము
జెందించుము నీదుభక్తి స్థిరపర్చుము నం
క్రిందవమత నారాయణ
కందళితానందమూలకంద ముకుందా॥ 92

డెందమ్మున దుర్గర్వము
పొందించకు భూతదయను బొదలించుము నీ
ముందుంచుము నారాయణ
కందళితానందమూలకంద ముకుందా 93

పొందుగ విన్నుంబాడుట
కుందప్పమతెట్టివృత్తి గొల్పించకు వ
న్నందయతో నారాయణ
కందళితానందమూలకంద ముకుందా॥ 94

ఎంద్దైన నాదుమిత్రుల
కందళికి నీ్పదుభక్తి నలరించుము కా
ళిందీప్రియ నారాయణ
కందళితానందమూలకంద ముకుందా॥ 95

ఇం దారోగ్య చిరాయువు
లందించు ాభీష్టజనము లలరగ దుది నీ
యందుంచుము నారాయణ
కందళితానందమూలకంద ముకుందా॥ 96

బృందావన సంచారా
నందయశోదాకుమార నానాశ్రిత స
న్మందారా నారాయణ
కందళితానందమూలకంద ముకుందా॥ 97

పొందుగ నీకీశతకము
సందర్శించుటకుకన్న సంతోషము నా
కెందుండును! నారాయణ
కందళితానందమూలకంద ముకుందా॥ 98

డెందం బదేమొ ధైర్యం
బందెను వినుఁజూడఁగలుగు నంచిప్పుడు వి
న్పందేహము నారాయణ
కందళితానందమూలకంద ముకుందా। 99

అందఱు దరియించుటకీ
కందములాచంద్రతారకంబుగ మహిలో
నందెలుపుము నారాయణ
కందళితానందమూల కందముకుందా॥ 100

శ్రీ ముకుంద శతకము సంపూర్ణము.

శ్రీరస్తు

శ్రీ ఆనందగజపతి మహారాజాజ్ఞచే

(సతతము సంతసమెసంగు సత్యవ్రతికిన్)

అను సమస్యకుం బూర్తిగా

సత్యవ్రతశతకము

కందములు

హితమిత వాక్సంతతికిన్
దతభూతదయానురతికి ధైర్యోన్నతికిన్
జతురమనీషాగతికిన్
సతతము సంతస మెసంగు సత్యవ్రతికిన్। 1

గతకిల్బిష వ్రతతతికిన్
జ్యుతదుర్జన సంగతికిని సూనృతమతికిన్
శ్రితరక్షణానురతికిన్
సతతము సంతస మెసంగు సత్యవ్రతికిన్ 2

స్తుతిదగు ధర్మనిరతికిన్
స్వతంత్ర సంచారధీర వసుధాపతికిన్
బ్రతుకేల యనృతమతికిన్
సతతము సంతసమెసంగు సత్యవ్రతికిన్। 3

అతుకు బ్రతు కనృతమతికిన్
స్వతంత్ర పరిజీవనంబు శౌర్యస్థితికిన్
బతిపరిచర్యలు సతికిన్
సతతము సంతసమెసంగు సత్యవ్రతికిన్। 4

వితథంబౌను గుమతికిన్
ప్రతిపక్షులనైన విజయమువచ్చు సుమతికిన్
ప్రతిభయగు స్స్వైరధృతికిన్
సతతము సంతసమొసంగు సత్యవ్రతికిన్॥ 5

సతత తపస్స్వాధ్యాయని
యతయోగవిలబ్ధశమదమాదిలసత్సూ
నృతవాదన ప్రకృతికిన్
సతతము సంతస మొసంగు సత్యవ్రతికిన్॥ 6

శ్రితజనపోషణ నిపుణా
ప్రతిమదయాశౌర్యధైర్య వైభవభర్మాం
చితమణి సూనృతమతికిన్
సతతము సంతసమొసంగు సత్యవ్రతికిన్॥ 7

కొతు కతుకు బితుకెఱుఁగని సు
మతికిన్సర్వోపకృతికి మానితగుణ సం
తతికిన్ సుకృతవసతికిన్
సతతము సంతస మొసంగు సత్యవ్రతికిన్॥ 8

అతుల ధనాఢ్యునికన్నన్
శ్రుతిస్మృతి విచారచతుర సూరులకన్నన్
బ్రతుకుమతెఱ్ఱనికన్నన్
సతతము సంతస మొసంగు సత్యవ్రతికిన్॥ 9

సతిసుతులఁ బాసియైనఁ
బ్రతిపక్షులు దనకునెట్టి బాధలిడినన్
వ్రతమున నేదైనన్
సతతము సంతస మొసంగు సత్యవ్రతికిన్॥ 10

క్షితిలోఁగూటికిగుడ్డకు
గతిలేకుండియును నెట్టి కష్టములైనన్
ధృతినిసుమంతయుఁజెదరక
సతతము సంతస మొసంగు సత్యవ్రతికిన్॥ 11

అతి మోహమున హతాత్మగ
క్షితిధనపతి కూతుఁరొకతె చేపట్టిన య
ష్ఠు తిరిపగాని మనంబటు
సతతము సంతస మొసంగు సత్యవ్రతికిన్॥ 12

ప్రతిబలములతో నోడలు
ప్రతికూలానిలముచేత వార్ధిమునుంగన్
మతిచెడనితటస్థునివలె
సతతము సంతస మొసంగు సత్యవ్రతికిన్॥ 13

క్షితిని హతాత్మువిదేశ
స్థితుఁడై గతి తెలియఁబోని చెల్వఁడురాఁగన్
మతినలరు పతివ్రతికటు
సతతము సంతస మొసంగు సత్యవ్రతికిన్॥ 14

బ్రతుకునసుంకం బెఱుఁగక
స్వతంత్రరాజ్యంబుచేయు ప్రభువలెనుబతి
వ్రతవలె సహజకవివలెన్
సతతము సంతస మొసంగు సత్యవ్రతికిన్॥ 15

చితికినయద్దంబట్టుకు
మతివా స్తవ మెపుడు పెక్కు మాయలఁజూపన్
క్షితినది స్పష్టముగాఁగన్
సతతము సంతస మొసంగు సత్యవ్రతికిన్॥ 16

అతగునకు దిగంతము రే
ఖతీరునన్నిజముదోఁచి గారడిచేయన్
మతినది గుర్తింపఁజాలిన
సతతము సంతస మొసఁగు సత్యవ్రతికిన్॥ 17

క్షితినడుగంటియు వాస్తవ
గతి పలువురు నడచుదారి గతికవలె న్నా
శతపొందక తలచూపన్
సతతము సంతస మొసంగు సత్యవ్రతికిన్॥ 18

బ్రతికినవఱకున్సర్పము
గతివిషముటుకల్ల వెడలఁగ్రక్కుచు నిజమన్
రతనముఁదాఁచు కుమతిచెడ
సతతము సంతస మొసంగు సత్యవ్రతికిన్॥ 19

క్షితికోదబ్బఱ తేఁల్కా
టుతీరునందోఁచకయుఁగడుంబాధింపన్
మతిసోర్పుమంత్ర మహిమన
సతతము సంతస మొసంగు సత్యవ్రతికిన్॥ 20

అతగునకుఁబుండు పొడమిన
గతినన్నృతముతోఁచి నాభి గడచి హృదయమున్
గుతుకియుఁ గొఱికి చనదన
సతతము సంతస మొసంగు సత్యవ్రతికిన్॥ 21

అతుకుడు దబ్బఱలల్లుచుఁ
గొతుకుచుబల్కెండెమారి కొఱికిన చెవితో
మతిచెడుసు మంచివాఁడున్
సతతము సంతస మొసఁగు సత్యవ్రతికిన్॥ 22

సతము దనగుట్టు దెల్పక
నృతవాదముతోడ దుష్ట నీతి జరఁగునా
మతకరివిగిడి చెడిపడన్
సతతము సంతస మెసంగు సత్యవ్రతికిన్॥ 23

క్షితినోర్వలేమి పాము వి
రతమును సూనృతముపాలు దాగ్రివియు విషరూ
పతఁగల్లిఁబంట నొసఁగన్
సతతము సంతస మెసంగు సత్యవ్రతికిన్ 24

అతుకుమెతుకు కతుకుకొమచు
బ్రతుకు పరాధీనమయ్యు బలుగోఁటునసూ
నృతమనని పంద చెడఁగా
సతతము సంతస మెసంగు సత్యవ్రతికిన్ 25

క్షితివిజము ప్రొద్దు మహిమల
నతికపటి యెఱుంగు బెటు ది వాంఛమువలెస
మ్మతివావికశక్యంబన
సతతము సంతస మెసంగు సత్యవ్రతికిన్ 26

మృతియొందెలేక నాల్కక
నృతమొందెను రామబలి హరిశ్చంద్రులటుల్
బ్రతుకఁదలంచిన సుకృతికి
సతతము సంతసమెసంగు సత్యవ్రతికిన్॥ 27

మృతిరానీ నాతవికిని
జితిఁజొచ్చెదవిప్రయట్లు సేయమిననుమా
నృతపరనర ప్రకృతికిన్
సతతము సంతసమెసంగు సత్యవ్రతికిన్॥ 28

మతకరి న్యాయవివాదుల
బ్రతుకులకై ధర్మసభలఁ బడియేనుఁగుగ్రు
డ్డిదపుటవలె నిజముగన
సతతము సంతసమెసంగు సత్యవ్రతికిన్ 29

ప్రతివాదియు వాదియు నిజ
ముతెల్పఁ దగవర్లు నెఱవు మొఱయిడువక్తల్
గతికిన పద్ధతులనఁగా
సతతము సంతసమెసంగు సత్యవ్రతికిన్ 30

గతిమాలినదవి రెండవ
మతిమాలిన పక్షకుఁ ద్రిప్ప మాటయుఁ దప్పన్
విశగామూఁట నిజముతెగ
సతతము సంతసమెసంగు సత్యవ్రతికిన్॥ 31

ఇతరుల సౌఖ్యము తనకెటు
జతబడుఁ దననాల్కనిజము జరుపక యున్నన్
దతదంభ సభాస్థితికన
సతతము సంతసమెసంగు సత్యవ్రతికిన్॥ 32

అతిరభసస్థితితోఁ గొం
దఱు తప్పించెలుకఁ బట్టు డాఁబున సత్య
స్థితివేడలు ధర్మసభనన
సతతము సంతసమెసంగు సత్యవ్రతికిన్ 33

క్షితి కంటకయెరసమ్ముప్రాఁ
కుతెన్నఁనన్నిజముతోఁచి తుచ్ఛితలోకం
బు తగిలియుఁ దగునిక చనన్
సతతము సంతసమెసంగు సత్యవ్రతికిన్॥ 34

అతగున కుబ్బు పొసంగున్
మతకరి తుదఁ దసదు ధనము మాయి కొసంగున్
మృతి జ్ఞుఁడును దొసంగున్
సతతము సంతసమొసంగు సత్యవ్రతికిన్॥ 35

పతియెడ మోసము గొల్పుచు
నతినిపుణతఁగల్లిమాట లాడు కులటకున్
మితిమీఱువిందెరాఁగన్
సతతము సతంసమొసంగు సత్యవ్రతికిన్॥ 36

మితిరేపు రే పనుచు నా
దితప్పనను చేండ్లు త్రిప్పి దిల్లవడి తుదన్
వితఁజూపుదబ్బుతి చెడన్
సతతము సంతసమొసంగు సత్యవ్రతికిన్॥ 37

క్రతువు మిషపెట్టి ధనముల
నతినిపుణతఁ జెనటి కూర్చి యాలికి నగలన్
మితి మీఱఁబెట్టి పొలియఁగ
సతతము సంతసమొసంగు సత్యవ్రతికిన్॥ 38

ఉతికిన దుప్పటితీరున
మతిశుద్ధతచెందుఁ జాటు మాటు తొలఁగినన్
ధృతివంతునకవి తెలిసిన
సతతము సంతసమొసంగు సత్యవ్రతికిన్॥ 39

చతురముగ నన్నృతకల్పనఁ
బ్రతిదినమున్నేయు దొంగ బ్రతుకుటకన్నన్
మృతిచెందుట సార్థకమౌ
సతతము సంతసమొసంగు సత్యవ్రతికిన్॥ 40

మతిలో హాలాహలము న
మృతముం బుక్కిటను గల్గి మెలఁగెడు నీచుం
డతిదుర్గతికిం బాల్పడ
సతతము సంతసమెసంగు సత్యవ్రతికిన్॥ 41

యతివేషమ్మంగైకొని
మతిహీనులఁ బెదరఁగొట్టి మాటున దంభుం
డతిభోగములఁ గ్రోలింపగ
సతతము సంతసమెసంగు సత్యవ్రతికిన్॥ 42

అతిజార విసుగుఁబతికిన్
మతిహీనుఁడు ధనములొసఁగు మఱితిరుపతికిన్
స్తుతిపొసఁగు జగత్పతికిన్
సతతము సంతసమెసంగు సత్యవ్రతికిన్॥ 43

క్షితిలోఁగొండె మలఁతికిన్
మతిలో ధైర్యంబుపూత మానుషసతికిన్
వితయగు బ్రతుకు కుమతికిన్
సతతము సంతసమెసంగు సత్యవ్రతికిన్॥ 44

కతికిన బానిస మెతుకులు
బ్రతుకులు స్నేహంబుపట్ల బల్కులు కొతుకుల్
ముతకనగు చూడ్కులంటక
సతతము సంతసమెసంగు సత్యవ్రతికిన్॥ 45

క్షతమువలె దేహికిం దను
క్షతగులఁదొలిసందెయట్లపో పడుచుతనం
బతిలాపము చదువనఁగా
సతతము సంతసమెసంగు సత్యవ్రతికిన్ 46

పతగములు సంజమింటం
బ్రతుకునకై కదలిఁ బట్ట మార్గకులపోలికన్
గొతికెడు లంచ మెఱుఁగవన
సతతము సంతస మెసంగు సత్యవ్రతికిన్॥ 47

అతుల వికారము కోరి మ
నృతవాదికి శక్తిహీన నీచకుమతికిన్
క్షితిసూనృతు నెడ సొగసది
సతతము సంతస మెసంగు సత్యవ్రతికిన్ 48

జత మోడ్పదో సిళల్వి
ద్వైతమ్ము బలుకల్లి పల్కు దిరిపెపుటక్కుల్
క్షితిలుద్ధత్వ మనృతునికి
సతతము సంతసమెసంగు సత్యవ్రతికిన్॥ 49

ధృతి చెడకయుంట కవికర
మతికినమనసుంట స్వైర మౌ గతియుంటన్
క్షితిలో సూనృతమతికిన్
సతతము సంతసమెసంగు సత్యవ్రతికిన్॥ 50

బ్రతుకున సింహాకృతికా
యతమంజుల సూనృతవచ నాధికధృతికిన్
హతదీ నార్తికి సుకృతికి
సతతము సంతస మెసంగు సత్యవ్రతికిన్॥ 51

బ్రతుకుపకృతి సలుపుట సూ
నృతమునకు ఫలంబు మంచి పేర్పు దెలుపుటల్
జతపడు సుస్థిరధృతికిన్
సతతము సంతస మెసంగు సత్యవ్రతికిన్॥ 52

గతము తలఁచి వెక్కుచుఁగడు
జతురము గాఁ దనదుడాలు చాటుఁచుఁగల్లల్
మితిమిగులఁబక్కు చెదుగన
సతతము సంతస మెసంగు సత్యవ్రతికిన్ ॥ 53

ఆతుకుడు సంపద గుసుపు ల
లఁతివాశకి వలపుతీఁట లగ్గు చెసఁటికిన్
గౌతుకుడు దబ్బతికెగ్గన
సతతము సంతస మెసంగు సత్యవ్రతికిన్॥ 54

క్షితిబచ్చి తోరణము నా
తతకిల్యాణంబు న నృత దంపతులకుఁబ
ద్ధతిపు వ్రైముడియు వృధయన
సతతము సంతస మెసంగు సత్యవ్రతికిన్॥ 55

ఆతుకుడు కాగితములా జీ
వితవిరహితమిక్కలంబు వెంట్రుకతత్త్వా
నృతిగతినిఁదెలుప లేవన
సతతము సంతస మెసంగు సత్య వ్రతికిన్॥ 56

మతికిందెలి పెడివా స్త
వ్యతశాస్త్రమసంగ మనుజు నందెపొదము నై
జతగుణు తది కృత్రిమమన
సతతము సంతస మెసంగు సత్యవ్రతికిన్॥ 57

క్షితియెక్కడ? దివ్యగ్రహ
తతియెక్కడ? నక్క దేవ తలమటు లన్నత
స్థితి జూపు నరుసకొల తగ
సతతము సంతస మెసంగు సత్యవ్రతికిన్॥ 58

అతిప్రాచీన పురాణము
లితిహాసంబులు చరిత్ర లిల నస్మిమి సూ
నృతమెటు పౌత్తములం దన
సతతము సంతస మెసంగు సత్యవ్రతికిన్॥ 59

అతిచంచల మవిదిత చి
త్తతత్వముం దెలుపగల్గు పత్రాంతలసూ
నృతమెటు శంకల తెగవన
సతతము సంతస మెసంగు సత్యవ్రతికిన్॥ 60

గతము నిరూపింపగ వి
స్మృతి ప్రకృత మెఱుంగఁ జపల హృత్తుభవిష్య
త్తుతలంప నిశ్చయమెట్లన
సతతము సంతస మెసంగు సత్యవ్రతికిన్॥ 61

క్షితిఁజాటుపుండు మామక
యి తడుమువైద్యంబ నాఁగ నిచ్చదెలుపు సూ
నృతమె టులజ్జామతిఁ న
సతతము సంతసమెసంగు సత్యవ్రతికిన్॥ 62

క్షితిలో దివ్యప్రకృతి గ
ణుతింపమృద్రూపులగు మనుజుల కెటులగున్
వితథము నరశాస్త్రంబన
సతతము సంతస మెసంగు సత్యవ్రతికిన్॥ 63

మితిమిగిలి గొద్దుమెసఁగున్
అతిలోభిమొగమున వెలితి హాస్యముపొసఁగున్
బ్రతుకున దబ్బఱి దొసఁగున్
సతతము సంతసమొసంగు సత్యవ్రతికిన్॥ 64

అతిసహవాసము గలుగక
క్షితిమిక్కిలి ననుభవంబు చెందక వస్తు
స్థితి నొరుని దెలియరావన
సతతము సంతస మెసంగు సత్యవ్రతికిన్॥ 65

క్షితిఁదనతాత్పర్యముతో
వితరుల భేదింపఁ గొఱుఁ యే యనఁ దన సం
గతి దేవుడెఱుఁగనీ యన
సతతము సంతస మెసంగు సత్యవ్రతికిన్॥ 66

క్షితి ననుమానము బిక్కై
క్షితయుఁ బ్రమాణంబు తెలుపఁ జాలడువా స్త
వ్యతమిగులు బ్రహ్మమటులన
సతతము సంతస మెసంగు సత్యవ్రతికిన్॥ 67

క్షితిఁదన్నెవ్వరుకనిరో
గతి తెలియఁడు ప్రొద్దినమ్మకము గొనకున్నన్
మతినొరుపిజమెటు కనునని
సతతము సంతస మెసంగు సత్యవ్రతికిన్॥ 68

అతుకుడు కూడు కుమతికిన్
పతివ్రతాతత్వమార్య్య వంశయువతికిన్
అతిశమము సహజధృతికిన్
సతతము సంతస మెసంగు సత్యవ్రతికిన్ 69

క్షితిదివ్యతత్వమగు సూ
నృతిత్వమఖిలేశు కరుణ నెనయుకయున్నన్
అతి గానేర్చిన రాదన
సతతము సంతస మెసంగు సత్యవ్రతికిన్॥ 70

క్షితిలో న(గుత్సితుఁ సూ
నృతమనశక్యంబుగా ద దేహేతువౌ వా
రితలలు తగవు నిరూఢిగ
సతతము సంతస మెసంగు సత్యవ్రతికిన్ 71

కృతయుగమనఁ గలియన సూ
నృతానృతములఁవిక్కనేక విశ్వాసమునం
జతపడుఁ గాలస్థితికన
సతతము సంతసమెసంగు సత్యవ్రతికిన్॥ 72

అతిలాప మశక్తియు దు
ర్మతిత్వముం గ్రూరచర్య మాయయు సన్నృతం
బు తెవులుగల నరుగుణ మన
సతతము సంతసమెసంగు సత్యవ్రతికిన్॥ 73

ప్రతికూల మనఁడు చెల్లియు
నతిక్రమము సేయఁబోపఁ డాశ్రిత దాక్షి
ణ్యతఁజూపు సుకృతినాఁగన్
సతతము సంతసమెసంగు సత్యవ్రతికిన్ 74

వితతానందకరము సూ
నృతమెల్లెడ మెప్పుదెచ్చి నిజముగనదియీ
క్షితినరు విలువ దెలుపునన
సతతము సంతసమెసంగు సత్యవ్రతికిన్. 75

క్షితినెల్ల దానఫలములు
నతులితమఖయోగ జప త పోతిశయము సూ
నృతమహిమకు సరికావన
సతతము సంతసమెసంగు సత్యవ్రతికిన్॥ 76

క్షితిపతులయొద్దఁ గొంచెము
బ్రతకుమఁ బనమోర్పనేమి నస్మృత మనెడు దు
ర్మతి నిండెంబడి చెడనన
సతతము సంతసమొసంగు సత్యవ్రతికిన్॥ 77

అతిథికి లోభివొసఁగున్
అతిమాత్రమునాఁగ సోమ దియ్యమొసంగున్
స్తుతి నిజమునకుఁ బొసంగున్
సతతము సంతసమొసంగు సత్యవ్రతికిన్ 78

అతికిన బూడిదపళ్లెబు
నతికిన మడిపొత్తు పంచె లురవడిమున్కల్
క్షితిసూన్యతమున నావన
సతతము సంతస మొసంగు సత్యవ్రతికిన్॥ 79

క్షితి నానందమయాము సూ
నృతమది వివరించి వ్రాయుటెటులో! నిక్క
ల్పితకవిత నిజ మెఱుఁగదన
సతతము సంతసమొసంగు సత్యవ్రతికిన్॥ 80

క్షితిఁగల్లకూట సాక్షులు
గుతర్క నాస్తికులు భ్రష్ట కుంఠితరులున్
జతపడ వాన గురియదన
సతతము సంతసమొసంగు సత్యవ్రతికిన్॥ 81

పతిభక్తి దేవభక్తియు
గతికోలఁదిగ దానశక్తి కరుణామతి సూ
నృతమంటనిచోఁ గఱవన
సతతము సంతసమొసంగు సత్యవ్రతికిన్॥ 82

క్షితిలో సోమరిపందకు
స్వతంత్రలౌకిక సుఖంబు సమకూరమి సూ
నృతమైనఁ బౌరుషంబిదు
సతతము సంతసమెసంగు సత్యవ్రతికిన్॥ 83

క్షితినూతఁబడ్డ కుక్కుటు
లతగుఁడు దన్నుద్ధరించు సతినికె కీడుం
జతపర్చి దుర్గతింజన
సతతము సంతసమెసంగు సత్యవ్రతికిన్ 84

వితవిందు రోగగతికిన్
వెత పడుచును బొడ్లియాడు వెకుముదిపతికిన్
సతమన్నృతము దుర్మతికిన్
సతతము సంతస మెసంగు సత్యవ్రతికిన్॥ 85

క్షితిఁగొంటె పోగత్తు చమ
త్కృతికల్పన లిచ్చకములు గేరడములు గ
ల్లతనమునకుఁ బిల్లలన్
సతతము సంతసమెసంగు సత్యవ్రతికిన్॥ 86

క్షితి దాతృత్వము సత్సం
గతిత్వ మౌదార్య శౌర్య గాంభీర్యంబుల్
దతకరుణా సూనృతములు
సతతము సంతస మెసంగు సత్యవ్రతికిన్॥ 87

అతికష్టమయ్యుఁ జేరువ
గతివింటికి వెదకు పొంధు కై వడిగా సూ
నృతమార్గ మెఱిఁగినడిచిన
సతతము సంతస మెసంగు సత్యవ్రతికిన్॥ 88

క్షితిలోఁ బాపము పున్నెము
హితప్రియత్వంబు సంత తానందంబున్
మృతి శాశ్వతత్వ మనఁగా
సతతము సంతసమెసంగు సత్యవ్రతికిన్। 89

అతిరతి వాంఛకుమితికిం
బ్రతిమర్కటచేష్ట నీచ మనుజాకృతికిన్
బ్రతుకువృథ లోకరతికి న్
సతతము సంతసమెసంగు సత్యవ్రతికిన్। 90

అతుకొక్కెడ బితుకొక్కెడ
బ్రతుకొక్కెడఁ దెలియలేక వశుఁడై కృశుఁడై
ధృతిదప్పుఁ గల్లపో తన
సతతము సంతస మెసంగు సత్యవ్రతికిన్। 91

క్షితినిచ్చిన విచ్చువిధయుఁ
బతియగుటకుఁ గారణంబు పరుగుట స్పష్టం
బు తిరిపగాఁడే లోభిగ
సతతము సంతసమెసంగు సత్యవ్రతికిన్॥ 92

బ్రతుకునఁ గృత్యాగృత్యము
లు తలఁపఁబో కొరుల బాధ లుసలుపునరులన్
మృతులనుచు వారివి విడిచి
సతతము సతంసమెసంగు సత్యవ్రతికిన్। 93

అతగునికంటక వాస్త
వ్యతదోబూచులను బుష్య ధానువిమాడ్కిన్
మతిభ్రమపెట్టి వెలుగునన
సతతము సంతసమెసంగు సత్యవ్రతికిన్। 94

క్షితినాత్మ భటులుమాటలు
మతికోటంబయులుదేటి మతీహితెఱు
ల్పొతిగిలి పతివెలఁ దెల్పఁగ
సతతము సంతసమెసంగు సత్యవ్రతికిన్॥ 95

క్షితిఁబుట్టియేడ్పు పుడిటి చ
రిత పెద్దలకన్న మేలు రో గాన్నృతమిం
తఁ దగులు దళకు నడిరదన
సతతము సంతసమెసంగు సత్యవ్రతికిన్॥ 96

మతదంభముతోఁ జక్రాం
కితముల కాల్పులను హోమ కృతపశుకోటుల్
క్షితిసూన్నృతఫల మొసగవు
సతతము సంతసమెసంగు సత్యవ్రతికిన్॥ 97

క్షితిలో సూన్నృత తత్వము
మతి నెఱిఁగి నుతించి నడుపు మాన్యులకున్నం
తతజీవనము క్తియనన్
సతతము సంతసమెసంగు సత్యవ్రతికిన్॥ 98

బ్రతుకునఁ జదువులు సందెలు
జతురకళా విపుణతయును సర్వప్రజ్ఞల్
వితసూన్నృతమాడవిచో
సతతము సంతసమొసంగు సత్య వతికిన్॥ 99

చతురకళా విద్యాసం
గతికిన్ స్థిరధృతికిఁ బ్రకట కరుణామతి కి
కృతి యానందగజపతికి
సతతము సంతస మెసంగు సత్యవ్రతికిన్॥ 100

సత్యవ్రత శతకము సంపూర్ణము.

మట్టు

నిట్టపట్టున్గొనియాడనినాలిక చింకిపాఁతపీలిక, కంబముయ్య పేఁయవ్రాయని కేలు తుప్పుక్కీలు, నరసింగనిఁదలంపని యుల్లము పాడుకల్లము, కంబమురాయని తిరునాళ్ళఁగనని కన్నులు మేఁకమెడచన్నులు సింగనికి మ్రొక్కనిబ్రతుకెంగిలి మెతుకు, రెంటబ్రాగుడు తిండిమెట్టంటువేల్పున్గొల్వనివారు మానిసులుకారు. నిక్క-మని వక్కాణించు పెద్దలమాట నమ్ముకొని నావాడినమాటలువిడిచి యిట్టి పీసుపలు కులప్పినముపంద నరసింగనిపై మతిమాటలల్లువారైనఁగూర్ప సలనికాని తీరున నాయలువేల్పు నెనరుమై నేఁబన్నఁగలిగినాఁడను. నిజముగా నెద్దియోకూఁతలు న్మేనిసన్నలున్దప్ప మొట్టమొదటఁదక్కుమేనితాల్పులకువలె మానిసులకుఁజూడఁ దఁలంపులొండొరు నెఱిఁగించుకొన జంత్రములుగాని వ్రాఁతలుగానిలేవు. ఏర్పు తోఁబుట్టునెల్లరు నేడుపుతోనే గిట్టకతప్పదు. బ్రతుకు తుదమొదళ్ళ దినుపేద్వేయగు నెడ నడ్డానినడుముకూడ సాజముగా నేడుపే కాకతీరదు. కావున మొత్తముపై నిట్టి వ్రాఁతకూఁత రకములన్నియు నెదోయేడుపులోఁ జేరినవే, కూడుకూర్పుకూట ములకై యెట్టిమానిసులైనం దమతమ వాఁతచేఁతలనెట్లో వెలితిపడక వీలా, మంచిగాఁగొందఱు న్డెడ్డగాఁ గొందఱు న్పుట్టిపెఱిగెడువారెల్లఁ దమకోర్కులు నెఱవేర్పు కొనఁజెల్లని మొల్లతెలుపుకొనుచుందురుగా, నిజముగా నెవ్వరైన నేర్వక తీరదు మతేర్పిన లాబములేదు, కోరుకొన్నట్లు జరుగదుకానికోర్కు లన్గొనసాగించు కొనుటకై యెట్లో దేవులాడకతప్పదు, కసింతయున్మందుకాఁజోవుపని నెఱుఁగఁ దరముకాదు, తమంతఁదామెట్లో జరుగు మంచిచెడ్డలెంతవారేనిఁ గుడువకతప్పదు, చావకతీరనిగూనివంపులాగున్నదబ్బాయీ మానిసిబ్రతుకు, నిక్కముగా నందఱికన్న నెక్కుడగా నుండవలెననియుఁ దాదలంచినట్లెల్లపనులు జరుగవలయుననెడుగొంతె మకోరిక మానిసికిఁబుట్టుతెగులు, బాపఁడు దొర కోమటికాఁపనెడు నాల్గుకొలముల కట్టుపాటువలె వాఁతవ్రాఁతచేఁతల పడికట్లన్నియు న్నూటికొకవంతు నెత్తివాండ్రచేఁత న్డక్కిన తొంబదితొమ్మిదిపాళ్ళు మోసకాండ్రచేతన్దప్ప తేర్పడినవని కొంతయైనఁ

దెల్పితేటలు కలవారొప్పుకొనకతప్పునా, కూడుకూర్కు కూటములతోడనే తక్కు
మేని తాలుపులమాట్కొఁదనివి పొందక లేనిపోని చేఁతకాని పనులకై తంటాలు
పడుచూరకు బుసపోని మంగలిపిల్లితల గొంటుగునట్లేయూ నాళ్ళనిచ్చుట మఱికి బ్రతు
కెల్లేనిఁగడుపని యేలాయియైననేమి పంక్తూ రింగొట్టుకొనుట కవితెలిసీతెలియక పిన్న
యైన నేమి పెద్దయైన నేమి పేదయైననేమి దొరయైననేమి కోరికోరిచెడుచున్నారాహా
పుట్టుక చావులఁ గలిదప్పికల మేల్కొడులు హెచ్చుతగ్గులు రేపుమాపులు క్రిందు మీఁదు
లందఱికొక్కటేకదా, యింతకుమ్మన మెఱుఁగఁదరముకాక దా గియున్న వేల్పొదిమ
పేదియో మనమమకొన్న మంచిపెద్దరలకుఁ దల్లివేరని తెలియఁజాలక పెద్దకుండల
కెనళ్ళు పెట్టుచు నందరానిపండ్లకఱ్ఱు చాఁపుచుఁ దుడకొకరొకరిఁదూలవాఁడి తన్ను
కొనుచు వలపుపగ పిసివారితనము తగులు పొగరుమచ్చరములన్నిక్కి యయ్యోనాకొరి
నట్లు బ్రతుకఁజాలనై తిననీ యేడ్చుచున్నాలియునంత యెల్లప్పుడున్ననతోడి వారికి
మేలేకోరెదు వెవ్వరికోగాని ముప్పొద్దునన్వేల్పు నేనమ్మికొల్చు మతేయొంటకాం
ద్రకోకాని దప్పదుగా తమతోడివారలనెల్ల తెఱంగు లన్నొప్పించి తామొక్కరే
పెచ్చుకుడిచి తెగఁగ్రొవ్వి విఱ్ఱవీఁగి బలిమినణఁగారు తిప్పకాయలే మొత్తముపై
మానిసులలో నెన్నఁడైన నేలయందంతటన్గనుపట్టుచుండురని సిరుకుపచ్చుట యొక
పొరపాటు కానేరదు. ఔరా కూటికొఱకే కోటిపిద్దెలు, తమచేతికిలొంగిన పనులమెద
మలిమిచంపు కూళఱన్నెములంట పదునాఱుసుద్ది వేడబములంట పదునెనిమిది విద్దె
లట, యఱువదినాలగు పిచ్చినేర్పులంట, యెన్నో దొంగవానివరుసలంట, యాస్తి
యిస్తువులంట, కొలనులంట: మడితడులంట, నోములంట, వస్తులంట, చదువు
సందెలంట, లెక్కలేని కొద్దిగొప్పతరముపరువులంట, మేల్కొడులంట, యేమీపొట్టక
కూర్కి యొకరుచెడవలె దా బాగుపడవలె, నందఱున్నొకయనవలెదా నొక్కఁడే కొరి
నట్టెల్ల బ్రతుకవలె; నని యతియాసన్వేగు సబ్బుళ్ళఁడోహో, వెజ్జుపెండ్లాముపకే తక్కి
నయిల్లాండ్రకిన్ని [illegible] తాను తిగెనును సామెతకుఁ దాక్కాణము కాక
మానఁడు తనతోడియం దఱితోఁగూడు పంచుకొని తినుచు నెల్లవారికిన్నంచి గావడుచు
కొనుచుఁదక్కినవారికన్న నెందులోనైన నం డనయొక్కవన్నాటుకొనకే యునుఱులన్నై

వన్నొప్పింప, కెల్లరికిన్మేలే చేయఁదలఁకొనుచుఁ గలనైన నగ్గలిచ్చకములాడక, మోసమొల్లక, నేలన్దున్నుకొని పండించుకొనుట తప్ప మఱేపనిమీఁదనైన న్బ్రతుక నెంచ, కెల్లతెలుంగుల పిరుగుపొరుగొలకు న్దోడ్పడుచుఁ, గొచెన్నఁడున్దిళ, మంచి నీళ్ళుతప్ప మఱేవెఱ్ఱి నీళ్ళేవిన్ద్రావకా, కయావులనేపెంచుకొని పాడికిడుచుచు, నాయా తెగలవారెక్కటిగాఁ బదిండ్లకుమించి యెడముగా నాయాయూళ్ళగట్టుకొన, కెయేకొల ములవా రాయాకొలములతోనే పెద్దలుచెప్పిన చొప్పున పీడుజోడు జతపడుతెన్నినఁ బెండిలిజరుపుకొనుచు, సేద్యము, వెఱ్ఱితికము, కూళమెకముల న్వేఁటాడుటయు, నీమూఁదుపనులుతప్ప, మఱేలేనిపోని యక్కఱమాలిన వ్రాఁతకూఁతచదువుసందెల జోలియు న్దలపెట్టకొకమందుకొఱకే వెఱ్ఱిచెప్పినచొప్పున మత్తుచిలు మదినుసులు వాడుకొనుచుఁ, దమ్మకొపాడుట కై వేల్పున్మ్రొప్పొద్దు లన్వేడుకొనుచు, మాఱు కోరిన యాటపాటమాటమీటల, నొండొరులకు వేడ్కఁగావించుకొనువారిన్దప్పక, కం బమయ్యె యిక్కట్టులన్ని యున్దప్పించి, కోరినన్నెండ్లు హాయిగా మన్నింపకమానఁడు, వ్రాఁతమొదలగు జంత్రములవలన నోటిపల్కుల న్మొట్టమొదటి పెద్దలు వెల్లడించు కుంటకుఁ గత, మాయాకుత్తుకల రవళివడి సొగసులుచెడి. చెవులకు వెగటుపుట్టించు ననియును, వ్రాఁతమొదలగు మూఁగజంత్రముల పలుకుబడికి! లేనిపోని వెఱ్ఱిమొఱ్ఱి వివరములు పుట్టించి, వేల్పుమీఁద నమ్మికన్జెదరఁగొట్టి, యరమఱలన్పెంచి, యొండొ రులకన్పొడునల్పి, కొలము మరియాదలన్మంటగలిపి, లాఁతులకులొంగియైన, నెట్లో పసువుమాలి, సిగ్గెడసి, యొకరికన్న నొకరెక్కుడు వారమనుకొని తెగనీల్గుచు, లం చములుబ్బర సొమ్ములన్మెక్కి యద్దిడ్డముగాఁ దేరగాఁ దివి క్రొవ్వెక్కి సోమరిపోతు లయి, యెల్లబోగములు నొండొరులన్మించి పిల్లివీఁగుచుఁ దమలోఁదమకేసరివడ, కొక రినొకరు మాపుకొనుచుఁ గ్రిందుమీఁదునకు రెంటికిన్జెడి, బలిమిం గోరి దబ్బునమడి యుదురని విజమెఱుఁగుటయే, రానురానీనాటికచ్చితెలుఁ, గఁదులోనెన్ని కగాలాఁతి మడి జోలికాసంతయున్లేని యీసీమపలుకిపుడు పంటకు పెచ్చెన్గావునా, నేలయందెల్ల వాడుకొనంబడు నెల్లమాటలతో నెద్దాని కలుపొక్కింతయులే, కెక్కటిగా, నేయెరుపు రంగైన నంటింమకొనకే పెరనాడవుచుండి యైనఁబోదుమక, తల్లితల్లినలె, నెల్లపలు

కులమిన్నయై, వెలయుచుంట, నీతేనెతీయవి విలాతితెలుఁగు నెప్పినాచేఁతనైన కొలంది, వీనిట్టిపుట్టు వేల్పువంద, న్నాషించిచదువరులెల్ల,, నాయల్లి నయిూస్పీసషుల కొనయడుగులద్దరించియైనఁ దమపుట్టువీడేర్పుకొనఁ గలుగుదురని. యెంచువారలన్న విన్నించి, నాయిలువేల్పు కాపాడుఁగాక. ఈవేల్పువందయందలి మాఋమూలపలుకుల కీపొత్తము కొనవ్వివరము తెల్పినాఁడను.

ఆజ్ఞాడాదిబట్ల నారాయణదాసుఁడు.
విజయనగరముదొర పాటబడి పెద్ద.

వేల్పువంద

సీ॥ ఏమందు నన్నన్న యీపృథ్వి కెవ్వఁడు నామొఱలవిని సన్నగ గలఁడు
నీకుఁదప్ప నిఁకెవ్వనికయినఁదరముకాదెందేని నాకోర్కెఁ బొందుసల్ప
నేల నాకీసిగ్గుమాలిన బ్రతుకు నిన్నాదగన కీవెత్తి పూడుపెట్టు
నేమఁడిసి కొలందిన్మమ్మరంబుగ నాపవిక్కురానివంత పెనఁగొనియె॥
వింగినేలల యందెల్ల నిండుపిల్ప కిలిమిచెలికొల్ప జాణువావఁవతాల్ప
కవికరంబున నునుగా నెవరుపిల్ప రెంటత్రాగుడుతిండి మెట్టంటువేల్పా॥ 1

సీ॥ తొఁచదువులె నిస్సుదెలియక మళ్ళిననాటుమాటలవినున్నాఁదరమ
యక్కటా యేల బియ్యాది మందిడితి నిన్నరయలేకిట్లసియాతుచుంటి
దొరకి దొరకక దాఁగురుమూఁతలాడెదొవంతొకొనీకన్న పట్టిమీఁద
కోరిక వెలివచ్చునేరవి యడియరి తోడనీకిట్లు కందువలు తగున॥
ఏమియనఁగలవిఁకనుత్తమేద్భుతప్ప నేరమెన్నకు నీకు జోహారొనర్తు
దొడ్డవఁమురితాల్ప పెంద్రోవపిల్ప రెంటత్రాగుడుతింకిమెట్టంటు వేల్పా॥ 2

సీ॥ వీనులు లేకీవు వినెదు కన్నులులేక కనెదు చెరమలేక గబ్బురయుదు
కయిలేక పనులెల్లఁ గావించెదవు నాల్కలేక చవిగొనెదవా కయివడి
మెయిలేక బ్రదికెదివిమ్మెయి నప్పసము వింగినేలలనీవు కావిదినుపేది
నీయాటకై నాకు నెగులిడ్డునీకిదే పాటి సన్గాచుచే పాటినీకు॥
ఇంకనేఁదాళఁజాల నన్నేలుకొమ్ము వెంటనే కానిపించువన్వించునన్ను
వద్దుతొలఁగించునాపసవట్టెవిషము రెంటత్రాగుడుతిండిమెట్టంటువేల్పా॥ 3

సీ॥ మోపితి నాయెపు నీపయి నీవుమేలే సల్పెదంచు నేనెఱుగలేక
నేర్చి యున్నేరక నేనూరకే కోరికోరి యూచిక్కు తగుల్చుకొంటిఁ
దలిదండ్రులెఱుకువగలగొప్పవారుచెప్పినమాటవినఁబోక చెనఁటినైతిఁ
దెలిసినయట్లునేఁ దెగనీల్గినన్ను నేఁబొగడుకొనుచులాఁతిదెగడుచుంటి॥
మానలేకుంటివిటుసిగ్గుమాలి పేగికూడుకూటమిదబ్బికక్కుర్తి గొంటి
నెట్టులేలెదొనన్ను గైపట్టి వడిగ రెంటత్రాగుడు తిండిమెట్టంటువేల్పా॥ 4

సీ॥ నీయెఱుఁగవి దెద్దియేనిలేదైన నాగోడవష తెవనితో నుడువుకొందుఁ
గనుక నాబ్రతుకునఁ గలిగిన వింతలు తెలిసినకొలఁదినేఁదెల్పు కొనెద
నయిదేండ్ల బుడుతఁడనై యున్న మొదలునన్గోరిచదువులెల్లఁ దారసిల్లె
నీకూర్మి పెంపున నేనులియున్నాఁతి సరకుగొనక హాయిజరుగుచుంటి॥
తక్కనే నాల్లపంటలు న్దనినిమీఱ నాడిపాడుచు నిన్ను నేవేడనిమ్మ
యీవుగాకివెలితిదీర్చు నెవ్వఁడింక రెంటత్రాగుడుతిండిమెట్టంటువేల్పు॥ 5

సీ॥ ఆఱవయేట విన్నరయు వెరవుతెల్పవైచిరి కన్నవారొప్పచనాకు
నానాటినుండి నేనాడుచుం బాడుచునీపేరు చాటుచుంటి నలుకొనల
నీవఱకున్గానియిఁకమీఁద హాయిగాఁబొదగించు నాబ్రతుకడిగినట్లు
కోరుకొన్నటునిన్నుఁ గొండాడుమై బింకము న్దెల్వితేటలఁబొనఁగవిమ్ము॥
ఎల్లతఱులందునాయాద విరవుకొనుమ యెన్న నీనింగినేలల విన్నుమాడ్కి
గడలిపడమటఁ బంటల తడినెసంగు రెంటత్రాగుడుతిండిమెట్టంటువేల్పు॥ 6

సీ॥ ఎఱిఁగినవాని యశ్లేను దలకుమించినట్టి పలుకులల విట్టులల్లుచుంటి
నేనెందుకు న్పనికిరానని తెలిసియుం బేరితవెలకై నర్పెట్టుచుంటి
చెలరేఁగి మేలు వచ్చినవల్లనాగొప్ప వెలిపుచ్చుచున్ విఱ్ఱవీఁగుచుంటి
కోరితిఁపురముఁలకొలఁది మీఱుచుపల్పియైపునీనెత్తిపై మోపుచుంటి॥
ఇరుగుపొరుగుల యొప్పమినెంచకుంటిఁ గొంచెవయ్యుఁ దగవరిలాగు
మనుచుంటి
నీవ్వదక్కనన్గాచువాఁడెవ్వఁడౌర రెంటత్రాగుడు తిండిమెట్టంటువేల్పు॥ 7

సీ॥ ఎలనాఁగమీఁదనే యెప్పట్లనాకన్ను పైవారియిడుమనాబ్రతుకుఱాన్న
కొంకక తినితాగిక్రొవ్వట నాపనియేల్కలతోడ నాకెందు ననవి
వనునేఁబొగడుకొంటనాపుట్టువు తెగులులాఁతిగొప్పకునాతలంపురగులు
నెల్లరికన్న నేనే యెక్కువనుకొందునే సిగ్గెదసి తెగనీల్గుచుందు
ముదిసినకొలందిఁగొడవలన్మగ్గుచుంటి నెందుకున్పనికిరాక యేవిట్టులుంటి
తెమలనీతగులమిఁకవలమురితాల్ప రెంటత్రాగుడుతిండిమెట్టంటువేల్పు॥ 8

సీ॥ ఈమబ్బు లీవాన లీగాలు లీమెఱుఁగు లీపవళ్లీమాపు లీవినుదల
యీచెర్వు లీయేఱు లీమెట్ట లీశారులీ నేల కదలిది స్సియొదళ్ల
ఈమంచి సెబ్బర లీకొద్ది గొప్పలీ రాకలు పోకలీ బ్రతుకు తెగుట
యీకోర్కు లీకూర్కు లికూర్కుడుకూటము లీవింతనడువడు లీతలఁపులు॥

కావు నీవియానిలుకడ కానిపనులు కానివాఁడను నావెట్టు లౌని వెఱ్ఱ
నిక్క మెఱిఁగించిసన్గావు నిన్నుగొల్తు రెంటక్రాగుడు తిండి మెట్టంటువేల్పా॥

సీ॥ ఈనాటికిన్దోఁచి తేతంద్రికాన నిన్గానియాడుతెల్వి నాకు నిదవేల
వింఢారనీగొప్ప కొండాడనా పాడనా యాడనా వ్రాయనా మఱిమఱి
రాలిప్పలైనఁ గరంగునట్లీచెంగుమీటనా చాటనా నాటనాట
నాతోడివారి కీమైతాల్పులకు నిన్నుగాన్పించనాకోరికలు చెలంగ॥

మాయమైపోకునిన్పతిమాలుకొందునిల్వ్యతుదముట్టనామొఱనెమ్మివినుము
కడుగనీనీయదుగులనాకంటితడుల రెంటక్రాగుడుతిండిమెట్టంటువేల్పా॥ 10

సీ॥ వింగి నేలలనెల్లనెగడుచుండుపనులకేను దాశీకుఁడనీవుకావు
నామేలుసేగులునామంచి సెబ్బరతలఁపుల నీడలై దావరించు
నీచెల్వమోరిమినెనరువిండుతనివి నిన్గొల్పునడియ పిన్పెంచుచేవ
యీవునీకంటెవేఱేదిన్పుగానకుండియువాలెమూడుకొనెడియెఱుకువ॥

యేనవఁగనిలకదలేమియిదుగడవగవొగరుమఱుకువ కొఱగామిమొఱకదంబుఁ
కల్లనీవార్పు బొమ్మనన్గావుతంద్రిరెంటతాగ్రిగుఁడుతిండిమెట్టంటువేల్పా॥ 11

సీ॥ నావంతయెట్లు మననిసల్పుకొందురాదులియైననాలోనితలపువెలికిఁ
గాపింపెచెదవు వాకట్టెదుటన్గానికలుపవానిన్నుబొగడుతెఱంగుఁ
పైకేడ్పుటకుగూడఁబన్కురానై తినాకుమఱెందుకిటువంటికొయ్యబ్రతుకు
కలగాని నిక్కము కాదు నిన్గనుగొంటనికమేవినిల్లు నేనెగులనేఁ॥

పెంచునామంచిహాయినవ్వించునన్ను వేడ్కనవయమునిన్గొలిపించుమాట
పాటమాటమీటలకెల్లవాఁలలర రెంటతాగ్రిగుతిండిమెట్టంటువేల్పా॥ 12

సీ॥ ఏఁదప్పుజరిగిన దెల్లనీవేయని తెలుపుము విన్న నేఁగొలుచుకొందు
నెప్పట్లనిట్లు నన్నేడిపించెదునాయనా యోరుపెఱుకనె నరులకుప్ప
నేరకచిక్కి కొంటిన్గోరికోరి యీతగులములోననే ఁగుజలిగిసి
ననునేఁడెలియఁజాలఁగనుకనీయరితప్పుకొనలేక నిన్నేడుకొనుచునుంటి॥

నీవుగాకెవ్వఁడిఁక నన్నావఁగలఁడు దబ్బునన్నాఁకుమన్నన్న జాలనేఁ
గలిమెలఁకుపకూర్కులకుఁ బైగావెలుఁగు రెంటత్రాగుడు తిండిమెట్టంటువేల్పు॥

సీ॥ ఈనలు తెగలవారీనాల్గుకాళ్ళయొదలు తాలుపులిఁకమిగుల మిడుకులు
తెలియ నలవికానిదిన్నెలు రాకపోకలివెల్ల నాకిల్లఁడవుఁ పనులు
నిక్కమలాక్కపివ్విసీడలుగాని నాకలమెలఁకువలరాకిడ చెలువులు
నికమునీవేమటినేనేహాళిక్కి నిల్కాడలేకయురియాటగందుఁగనుక॥

ఎన్నఁడున్దన్విగొనఁగలనేనినాకు నీకుమతివాసియే కానరాకయుండు
నెందుకీయాకదంపునన్నెలుమీవు రెంటత్రాగుఁడు తిండిమెట్టంటువేల్పు॥ 14

సీ॥ ఎయ్యెడన్నింగిలాగేనంటులేకున్న వాఁడనంచు నైపైకిఁ బల్కుచుంటి
నన్నెల్లతెలఁగుటన్గాపాడు పిమ్మట తలఁపక నాగొప్ప తెల్పుకొంటి
ని:మగానాకుఁగోరికయెలేదని చెప్పుకొనుచప్పసముకానికూళ్లతిఁటి
నుకులుడ్గిమీఁద...డుల మూసికొనియేదోమూలనుండక సిగ్గుమాలియుంటి॥

ఆమతిన్నఁగానేపితోఁకవలెనాద నరిదఁడుౘ్రేలయనుమాటనాడికాద
వాలునాౘ్రదుకిఁక నైనజాలితేవ రెంటత్రాగుఁడుతిండిమెట్టంటువేల్పు॥ 15

సీ॥ ఏఁగల్లకానిచో నెల్లదిన్నెలు కల్లలని యిక్క నేనల్పననువుకాదు
చీఁకటిమ్పట్టించుఁజీకటియేకాని నిక్కమేలేదు హాళిక్కిదక్కఁ
దలఁపులేకుంట నిన్నలను విట్టంబగుఁగాని తలంపులమానఁదరమ
నికముకల్లలకు వాసికలుగకున్నచో నీకునాకున్నేఁటిఁ కేకొలనగు॥

బంకినంటినయీఁగకై పడిఁజదువునఁ దగిలియెందుఁబోలేకిట్లు శలఁకుచుంటి
నాకువిన్గొల్చునమ్మికిన్గలుగనిమ్మ రెంటత్రాగుఁడుతిండిమెట్టంటువేల్పు॥ 16

సీ॥ కూరకులోమఱి కువగంటిఁ గలమెలఁ కువలందుఁ బొంగుఁ ద్రుంగుఁ గనుగొంటిఁ
మెలఁకువనిక్కము కలకల్ల యసుకొంటిఁ గానినామెరమెర నగడవకుంటిఁ
గలమెలఁకువల నాకల్మియున్గాఁడకు నందు నాలేమియు నరయుచుంటిఁ
గలుగదు కల్లనిక్కము పమ్మికాఁబోదు నాయుక్కివాలెము నాకువికము॥

నన్నుగూర్చి యెఱిఁగితి నీనాటికేను నిన్ను గొల్చుతఱిన్దప్ప నేహానికి
చాలు గాసటబీసట చదువిఁకేల రెంటఁద్రాగుడుతిండి మెట్టంటువేల్పా॥ 17

సీ॥ అన్నన్నసోకుడు తెమ్మన్ననాకల్ల తెల్వియేనన్ను గుందింపఁజొచ్చెఁ
దిరుపతిలోఁగుంటి తిర్మడికెరంగున త్లెలలాఁతిగ్గాల్తు నీవుకలుగ
బడికేగనున్న తెల్విడికూడఁబోయిన తెఱగయ్యెనేను ముదిసినకొలఁదిఁ
జదువరికంటె మీ ల్చాకియన్నటుల నాకన్నవిక్కముగనె ద్దైనయము॥

తఱిఁగెనెఱుకువ మఱుకువ పెఱుగుచుండె హాయిదిగజాఱెఁజెదుకొఱ్కె హద్దుమీఱె
నీవుతప్పనగ్గాదవాఁ డెవ్వఁడింక రెంటఁద్రాగుడుతిండి మెట్టంటు వేల్పా॥ 18

సీ॥ పులిపొదువుఁబిదుకఁ బోవనౌ గాని విన్దలఁపవిచెనఁటి చెంతఁజనరాదు
